www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | రాజమహేంద్రవరం సిటీ

నేడు తునిలో పవన్ కల్యాణ్ సభ



తునిరూరల్, మే 4 : జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదివారం తునికి రానున్నారు. తుని నియోజకవర్గ కూటమి టీడీపీ అభ్యర్థిని యనమల దివ్య ఎంపీ జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయశ్రీనివాస్ తరపున ప్రచారంలో పాల్గొననున్నారు. చామవరం రోడ్డులో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ ప్రాంతానికి హెలికాప్టర్‌లో పవన్ మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకోనున్నారు. చామవరం నుంచి ఎస్.అన్నవరం మీదుగా తుని పట్టణానికి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీతో చేరుకుంటారు. తునిలో కొత్తపేట, గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి, అంజనేయస్వామిగుడి, రైల్వేస్టేషన్ రూటు మీదుగా గొల్ల అప్పారావు సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో పవన్‌కల్యాణ్ ప్రసంగిస్తారు. దీంతో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ మధువీరేష్, ఆ పార్టీ నాయకులు గణేష్, బోనం చినబాబు తదితరులు హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు.

జనచంద్రం..



భూమి మీదా..జగన్‌దా : మీ పాస్‌బుక్‌పై జగన్ బొమ్మా..

బాబుకు వర్మ విజయతిలకం..

కాకినాడ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

కాకినాడలో నీరాజనం



ప్రజాగళం సభలో చంద్రబాబు పక్కన నిలబడి మాట్లాడుతున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండబాబు, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

- ద్వారంపూడి జగన్‌రెడ్డి బినామీ
- కాకినాడను అక్రమాలకు కేంద్రంగా మార్చారు..
- మరొక పులివెందుల్లా చేయాలని చూస్తున్నారు..
- పవన్ కాలిగోటికి ద్వారంపూడి సరిపోడు..
- అలాంటి వాడిని చిత్తుగా ఓడించాలి
- బహిరంగ సభలో చంద్రబాబు పిలుపు

కలెక్టరేట్ (కాకినాడ), మే 4 : కాకినాడ సాగరతీరం జనచంద్రమైంది.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును చూసేందుకు వచ్చిన జనంతో నగరం పసుపుమయంగా మారింది. కాకినాడ జగన్నాథపురం అన్నమ్మ ఘాటీ సెంటర్ నుంచి నరసింహరోడ్, ఎన్టీఆర్ బ్రిడ్జి, సినిమారోడ్ మీదుగా సంతచెరువు సెంటర్ ప్రజాగళం బహిరంగ సభ ప్రదేశం వరకు రోడ్‌షో ఉత్సాహంగా కొనసాగింది. రోడ్‌షోలో ఎక్కడికక్కడ జనాలు బారులు తీసి పసుపు జెండాలతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. తప్పెటగుళ్లు, కోలాటాలు, తీన్‌మార్ డాన్స్‌లతో హోరెత్తించారు.అనంతరం కాకినాడ సంతచెరువు సెంటర్‌లో శనివారం జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి జగన్‌రెడ్డి బినామీ అని చంద్రబాబునాయుడు అన్నారు. ద్వారంపూడి దొంగ అయితే జగన్‌రెడ్డి గజ దొంగ అని ధ్వజమెత్తారు.వీరిద్దరూ కాకినాడ నగరాన్ని గంజాయి కేంద్రంగా, డ్రగ్స్ కేపిటల్‌గా, దొంగ బియ్యం రవాణా చేసే కేంద్రంగా తయారచేశారని విమర్శించారు. అలాంటి ద్వారంపూడిని ఎన్నికల్లో జనం చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. భూమి రికార్డులుంటేనే మార్చేసి భూములు కబ్జా చేసి ఇక్కడ ఎమ్మెల్యే ఇక ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమల్లో ఉంటే కబ్జాలకు అడ్డే ఉండదని విమర్శించారు. ఎస్ఈజడ్‌లో 8700 ఎకరాలు కూడా చేతులు మారాయన్నారు. పరిశ్రమలు వస్తాయని ఎస్ఈజడ్ ద్వారా భూములు సేకరిస్తే వాటిని తరిమేసి ఎస్ఈజడ్‌ను సైతం లాగేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో వందకోట్ల రూపాయిల విలువైన భూదాన యజ్ఞం బోర్డు భూములను కాజేసేందుకు ద్వారంపూడి యత్నించారని ఆరోపించారు. జిల్లాలో పెద్దాపురం, జగ్గంపేట, అనపర్తి నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయిల విలువైన గ్రానైట్ కొండలను తవ్వి అక్రమార్జన చేశారని విమర్శించారు. ఆఖరికి కాకినాడలో సీబీసీఎన్‌సీ ఆస్తులను సైతం కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 26 వేల మంది ఖాతాదారులకు కుచ్చుటోపీ పెట్టిన జయలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకు అక్రమాలకు అండగా నిలిచి ద్వారంపూడి లబ్ధిపొందారని ఆరోపించారు. ప్రశాంత నగరంగా పేరొందిన కాకినాడను మరొక పులివెందుల్లా తయారు చేసేందుకు వీరు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైసీపీ రౌడీలకు ఓటువేయకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దొంగగా పేరుగాంచిన ద్వారంపూడికి పవన్‌కల్యాణ్‌కు సవాల్‌చేసే స్థాయి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పవన్‌కల్యాణ్ కాలిగోటికి ద్వారంపూడి సరిపోడని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైతే కాకినాడ నగరంలో టెక్నాలజీ టవర్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కాకినాడలోనే ఉండి అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఉద్యోగాలు చేసే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. మత్స్యకారుల పాలిట పెనుశాపంగా తయారైన 217 జీవోను రద్దు చేసి.. మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో అన్ని స్థానాల్లో గెలుస్తామని, పిఠాపురంలో వర్మ బాగా పనిచేస్తున్నారని చంద్రబాబు కితాబిచ్చారు. కాకినాడ పార్లమెంట్ ఈవీఎంలో నెంబరు 9పై ఉన్న గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ అసెంబ్లీకి ఈవీఎంలో 4వ అంకెపై ఉన్న సైకిల్ గుర్తుపై ఓటు వేసి బీసీ నాయకుడు వనమాడి కొండబాబును గెలిపించాలని కోరారు.టీడీపీ నాయ కుడు పిఠాపురం వర్మ చంద్రబాబుకు గంధంతో కూడిన మాలను మెడలో వేశారు. కుంకుమ బొట్టుగా పెట్టి విజయం తమదేనని ప్రకటించారు.

అడుగడుగునా నీరాజనం

కాకినాడ రూరల్, మే 4: కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడకుదురులోని హెలిపాడ్ వద్ద దిగి రోడ్డు మార్గాన రూరల్ మండలం తూరంగికి సాయంత్రం 6.10 గంటలకు టీడీపీ అధినేత చంద్రబాబు చేరుకున్నారు. ఆయనకు కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీ ఘనస్వాగతం పలికారు. హెలిపాడ్ వద్దకు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, కోకోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, వీవై దాస్, చిక్కాల రామచంద్రరావు చేరుకోగా అక్కడే కాసేపు చంద్రబాబు వారందరితో మాట్లాడారు. అనంతరం పి.గన్నవరానికి చెందిన కొంతమంది వైసీపీ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు ద్వారా చంద్రబాబు సమక్షంలో టీడీపీ చేరారు. తదుపరి ప్రచార వాహనంలో తూరంగికి చేరుకోగా భారీ గజమాలతో స్వాగతం పలికి సైకిల్ ర్యాలీతో చంద్రబాబును ఆహ్వానించారు. కాకినాడ సిటీ అభ్యర్థి వనమాడి కొండబాబు రెండు రోజులుగా చంద్రబాబు పర్యటనే విజయవం తంపై పార్టీశ్రేణులను సమాయత్తం చేశారు.నగ రంలోని పలు ప్రాంతాల నుంచి చంద్రబాబు రోడ్‌షో చూసేందుకు తరలివచ్చారు. సినిమా రోడ్ తిలక్‌స్ట్రీట్ సెంటర్ వద్ద చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ క్రేన్ సాయంతో గజమాల వేశారు. పది వేల మంది జనాలు తరలి రావడంతో చంద్రబాబు రోడ్‌షో విజయవంతంగా సాగింది.



అభిమాన సాగరం : విక్టరీ సింబల్ చూపుతున్న మహిళ.. ఆనందంగా చూస్తున్న మహిళలు.. పువ్వులతో అభిమాని..

మీ పథకాలు సూపర్ : పథకాల పోస్టర్లతో మహిళలు



నువ్వు రావాలయ్యా : కాకినాడ చంద్రబాబు రోడ్ షోలో అభిమానం



వేమగిరి సమీపంలో ఎన్‌హెచ్ పక్కన ప్రధాని సభ కోసం చేస్తున్న ఏర్పాట్లు

రేపు ప్రధాని మోదీ రాక

- రాజమహేంద్రవరం శివారు వేమగిరిలో విజయశంఖారావం
- ఎన్నికల సభకు హాజరుకానున్న చంద్రబాబు, పవన్, పురందేశ్వరి
- హైవే వద్ద టీడీపీ మహానాడు జరిగిన ప్రాంతంలోనే ఏర్పాట్లు
- గోదావరి జిల్లాల నుంచి 2 లక్షల మంది వస్తారని అంచనా
- ఎస్‌పీజీ సూచనల ప్రకారం భద్రత ఏర్పాట్లు.. ట్రాఫిక్ మళ్లింపు

రాజమహేంద్రవరం, మే 4 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం రాజమహేంద్రవరం రానున్నారు. కూటమి భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, జనసేన అధి నేత పవన్‌కల్యాణ్ కూడా రానున్నారు. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి హాజరవుతారు. విజయ శంఖారావం పేరుతో నిర్వహించే ఈ సభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అడిషనల్ డీజీ అతుల్‌సింగ్ ఆధ్వర్యంలో పోలీసు భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎస్‌పీజీ అధికారుల సూచనల మేరకు సభ వద్ద భద్రతాపరమైన చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయానికి మొత్తం సభ ప్రాంగణమంతా ఎస్‌పీజీకి అప్పగించాలనే ఆదేశాలు ఉండడంతో చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్, తూర్పుగోదావరి ఎస్పీ జగదీశ్ భద్రతా ఏర్పాట్లను చూస్తున్నారు. నలుగురు అడిషనల్ ఎస్పీలు, 8 మంది డీఎస్పీలతోసహా మొత్తం 2,347 మంది పోలీస్ సిబ్బందిని ప్రధాని బందోబస్తుకు వినియోగిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర బలగాలు కూడా మోహరించాయి. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ట్రాఫిక్ మళ్లింపును గమనించుకుంటూ వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ జగదీశ్ సూచించారు. 6వ తేదీన ఉదయం 6గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి వస్తాయన్నారు. అలాగే ప్రధాని మోదీ కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని కొత్తగా ఏర్పాటుచేస్తున్నారు. హెలిపాడ్‌లో నేతలు కాన్వాయ్‌లో జాతీయ రహదారి మీదుగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమానికి వెళ్లే రోడ్డుకు చేరుకుంటారు. ఈ మార్గంలో ఇబ్బందిలేకుండా ఇప్పటికే జాతీయ రహదారిపై డివైడర్‌ని తొలగించారు. సభా స్థలికి చేరుకోవడానికి ఓ ప్రైవేటు వ్యక్తి పొలంలో రహదారిని ఏర్పాటుచేస్తున్నారు. ఈ మార్గంలో కాన్వాయ్ సభా ప్రాంగణానికి చేరుకుంటుంది. ఇక హోరుగాలి, వాన వచ్చినా కూడా చెక్కుచెదరని విధంగా సభా ప్రాంగణం ఏర్పాటుచేశారు. వేదిక ముందు 50 వేల మంది, ప్రాంగణంలో మరో 50 వేల ముందు కూర్చోవడానికి కుర్చీలు వేశారు. మొత్తం రెండు లక్షల మంది హాజరవుతారని అంచనా. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఇక్కడ ఎంపీ బరిలో ఉండగా, నర్సాపురం లోక్‌సభలో కూటమి తరపున బీజేపీ అభ్యర్థి భూపతిరాజు వర్మ పోటీ చేస్తున్నారు. అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. వీరితోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రధాని మోదీ ఇక్కడకు వస్తున్నారు. గోదావరి జిల్లాల పరిధిలో సభ కోసం జనం తరలి రానున్నారు. గత ఏడాది వేమగిరిలో టీడీపీ మహానాడు నిర్వహించిన బహిరంగ సభ ప్రాంతంలోనే ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ప్రధాని పాల్గొనే సభ వేదికపై మొత్తం 44 మంది ఆశీనులయ్యేటట్టు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుతోపాటు, కాకినాడ, అమలాపురం, నర్సాపురం, ఏలూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థులతోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలకు కూడా అవకాశం ఉందని బీజేపీ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి కాశీ విశ్వనాథ్‌రాజు తెలిపారు.

ప్రధానమంత్రి రాక ఇలా..

ప్రధాని మోదీ చత్తీస్‌గఢ్ నుంచి ప్రత్యేక విమానంలో సోమవారం మధ్యాహ్నం 2.55 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సభాస్థలికి చేరుకుంటారు. 3.30 గంటలకు సభావేదిక మీదకు వస్తారు. 4.30 గంటలకు ఆయన ప్రసంగం ముగిస్తారు. ఆయన కోసం ప్రత్యేకంగా గ్రీన్‌రూమ్‌తోపాటు పలు సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని పయనించే హెలికాప్టర్ శనివారం సాయంకాలం ట్రయల్ రన్ వేసింది.

టెన్త్ ఫెయిలయ్యావని తిడుతున్నారని.. బాలిక ఆత్మహత్య



కుమార్తె మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి

నల్లజర్ల, మే 4: పదో తరగతి ఫెయిల్ కావడంతో తల్లిదండ్రులు ప్రతి రోజు చీవాట్లు పెట్టడాన్ని జీర్ణించుకోలేని పసి హృదయం ఫ్యాన్‌కు ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లజర్ల మండలం పుల్లలపాడులో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పుల్లలపాడుకుచెందిన దాసరి దుర్గారావు,నిర్మల దంపతుల కుమార్తె వనలక్ష్మి(15) శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఊరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వనలక్ష్మి ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఫెయిలైంది. ఇతరుల పిల్లలను పోల్చి తరచూ తల్లిదండ్రులు చీవాట్లు పెడుతున్నారు. ఇదే క్రమంలో శనివారం ఉదయం వనలక్ష్మిని తల్లి మరోమారు మందలించింది. దీంతో మనస్థాపం చెంది తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లిన తరువాత మధ్యాహ్నం ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి పోసుకుని మృతి చెందింది. ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు ఫ్యాన్‌కు వేలాడుతున్న కుమార్తెను చూసి బోరున విలపించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



భవిష్యత్‌కు.. వెలుగునిచ్చేది ఓటు

రాజమహేంద్రవరం సిటీ,మే 4: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ కోఆర్డినేటర్ ఎస్.సుభాషిణి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు సూచించారు. జిల్లా సమగ్ర శిక్ష, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి రాజమహేంద్రవరం కోటగుమ్మం వద్ద గల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి పుష్కరాలరేవు వరకు క్యాండిల్ ర్యాలీ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైందన్నారు.

6,20,695 ఓటరు స్లిప్‌లు పంపిణీ

రాజమహేంద్రవరం సిటీ, మే 4: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికి ఓటరు స్లిప్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని.. ఇప్పటి వరకు జిల్లాలో 6 లక్షల 21 వేల ఓటరు స్లిప్‌లు అందించినట్టు జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ కే మాధవీలత తెలిపారు.ఈ స్లిప్‌లు 1577 మంది బీఎల్‌వోలు పంపిణీ చేస్తున్నార న్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం ఓటర్లు 16,23,149 మంది ఉండగా అందులో 15,96,946 మంది ఓటర్ల స్లిప్‌లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుంచి జిల్లాకు వచ్చాయన్నారు. వాటిలో ఈ నెల 3వ తేదీ నాటికి 6,20,694 మందికి ఇంటింటి తిరిగి స్లిప్‌లు పంపిణీ చేశారని తెలిపారు.

జనసేన కార్యకర్త ఫోన్‌లో స్టేటస్ చూసి వైసీపీ కార్యకర్త దాడి 5 | శిరోముండనం కేసు తీర్పుపై ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లాలి | నేడు శెట్టిబలిజ,గౌడల సమావేశం

వైసీపీ పాలనలోనే దళితులపై దాడులు



మేము మీ వెంటే : నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి మద్దతుగా ఐక్యత చాటుతున్న దళిత సంఘాల నాయకులు చిత్రంలో కేఎస్.జవహర్, అయ్యాజీ వేమా, మోకా ఆనంద సాగర్

- దాడులపై చర్చకు సిద్ధమా
- నేను రాజ్యాంగబద్ధంగా పనిచేస్తా
- నాపై ఎమ్మెల్యే అసత్య ప్రచారం
- కూటమి అనపర్తి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి

అనపర్తి, మే 4 : ఐదేళ్ల వైసీపీ పాలనలో దళిత క్రిస్టియన్ మైనార్టీలపై ఇష్టానుసారం దాడులకు పాల్పడ్డారని.. దీనిపై వైసీపీ నాయకులు చర్చకు సిద్ధమా అని కూటమి అనపర్తి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సవాల్ చేశారు. అనపర్తిలోని ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపంలో శనివారం నియోజకవర్గ ఎస్సీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనపర్తిలో తాను బీజేపీ తరపున పోటీలో ఉండడంతో వైసీపీ అభ్యర్థి డాక్టర్ సూర్యనారాయణరెడ్డి తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాను లౌకికవాదినని అంబేడ్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేస్తానన్నారు. నా హయాంలో అభివృద్ధి జరిగితే వైసీపీ హయాంలో అభివృద్ధి పేరుతో ఆర్చ్‌లు వెలిశాయన్నారు. నియోజకవర్గంలో దళితుల పట్ల వైసీపీ నాయకులు ప్రవర్తించిన తీరుకు తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి కేఎస్.జవహర్ మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి లాంటి రాజకీయ చతురుడు అనపర్తి నియోజకవర్గంలో ఉండడం ఇక్కడ ప్రజల అదృష్టమన్నారు. మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో కనీవిని ఎరుగని రీతిలో దళిత, క్రిస్టియన్లపై దాడులు పెరిగిపో యాయన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే దళిత, క్రిస్టియన్, మైనారిటీలే నష్టపోతారన్నారు. టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటేనే భవిష్యత్ ఉంటుంద న్నారు.సమావేశంలో మాల, మాదిగలు ఐక్యత చాటడం కన్నుల పండువగా ఉందంటూ పలువురు దళిత నేతలు వ్యాఖ్యానించారు.



కమలం గుర్తుపెట్టుకోండమ్మా : నల్లమిల్లి భార్య మహాలక్ష్మి, కుమారుడు మనోజ్‌రెడ్డి, కుమార్తె సనాతని ఎన్నికల ప్రచారం

రెండు ఓట్లు కమలానికే వేయండి..

ప్రచారంలో నల్లమిల్లి కుటుంబం

అనపర్తి నియోజకవర్గ ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం కోరుతూ శనివారం అన పర్తి మండలం పొలమూరులో ఆయన సతీమణి మహాలక్ష్మి, కుతుకులూరులో కుమార్తె డాక్టర్ సనాతని, బిక్కవోలు మండలం ఇల్లపల్లిలో తనయుడు మనోజ్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ప్రజల వద్దకు వెళ్లి ఎంపీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న పురందేశ్వరిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లమిల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థి స్తున్నారు. రెండు ఓట్లు కమలం గుర్తుపై వేయాలని కర పత్రాలు పంచుతూ వారు ప్రచారం నిర్వహించారు.

వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల సంఘం కొత్త సదుపాయం

ఓట్ ఫ్రమ్ హోమ్..

పెద్దాపురం, మే 4 : ఓట్ ఫ్రమ్ హోమ్ మీరు వినే ఉంటారు. గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం దీనిని ప్రవేశపెట్టింది. గత సంవత్సరం తెలంగాణలో కూడా హోమ్ ఓటింగ్ నిర్వహించారు. ఈనెల 13న ఎన్నికలు జరగబోతున్నాయి. అందువల్ల ఈనెల 6 నుంచి 8 లోపు ముగించాలని ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీచేశారు.

హోమ్ ఓటింగ్ అంటే..

హోమ్ ఓటింగ్ అంటే ఇంటి నుంచే ఓటు వేయడం. 80 ఏళ్ల దాటిన వారు, దివ్యాంగులు ఇంటి నుంచే బ్యాలెట్ విధానంలో ఓటు వేయవచ్చు. దివ్యాంగుల్లో 40 శాతం వైకల్యం ఉన్నవారు ఈ సదుపాయం పొందవచ్చు. ఈ విధానంలో వేసే ఓటు బ్యాలెట్ బాక్సుల్లో ఉంటుంది. జూన్ 4న కౌంటింగ్ రోజు ఈ ఓట్లను కూడా లెక్కిస్తారు.

అర్హులు వీరే...

ఓట్ ఫ్రమ్ హోమ్‌కు ముందుగా 12 డి ఫారమ్‌ను సమర్పించాలి. ఈ ఫారం సమర్పించినవారు మాత్రమే ఇలా ఓటు వేయడానికి అనుమతి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికే ఎన్నికల సిబ్బంది వస్తారు. వచ్చే ముందు సమాచారం ఇస్తారు. ఆ రోజున ఓటు వేయాలనుకునేవారు అందుబాటులో ఉండాలి. ఎన్నికల సిబ్బంది తమతో బ్యాలెట్ బాక్సును తీసుకువస్తారు. అందులో ఓటు వేయవచ్చు. ఓటు ఎవరికి వేశామన్నది ఇతరులకు తెలిసే అవకాశం ఉండదు. మన ఇంటికి గెజిటెడ్ ఆఫీసర్, అసిస్టెంట్ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది వస్తారు. ఈ టీమ్ వచ్చినప్పుడు మీరు ఇంట్లో లేకపోతే, మరో రోజు కూడా ఇంటికి వస్తారు. అయినప్పటికీ మొదటిసారి వచ్చినప్పుడే ఓటు వేసేలా ప్లాన్ చేసుకోవడం మంచిది.

అతని ఫోన్ కోసం వెయిటింగ్



ఉప్పలగుప్తం, మే 4: కోనసీమలో ఎన్నికల బెట్టింగ్ రాయుళ్లంతా ఇప్పుడు అతని ఫోన్‌కాల్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారు. సిద్ధమేనా అని రెచ్చగొట్టిన అతని ఫోన్ కోసం ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. ఇంతకీ అసలు కథ ఏమిటంటారా?? 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమకు చెందిన ఒక వ్యక్తి జగన్ ముఖ్యమంత్రి పీఠమెక్కుతారని రూ.50లక్షలు బెట్టింగ్ అంటూ ఇతర పార్టీల్లోని ఎక్కువ మందికి ఫోన్లు చేశాడు. దానికి టీడీపీలోని పలువురు యువకులు స్పందించారు. బెట్టింగ్‌లో పాల్గొని పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లోనూ సీన్ రిపీటయ్యింది. పది రోజుల క్రితం అదే వ్యక్తి నుంచి బెట్టింగ్‌కు సిద్ధమా అంటూ ఫోన్ కాల్స్ వచ్చాయి. జగన్ ఓటమి ఖాయమంటూ పందెం కాసేందుకు యువకులు రెడీ అయ్యారు. గతంలో మాదిరిగానే తమ అంగీకారాన్ని ఫోన్లో తెలిపారు. పందెం ఓకే చేసుకునేందుకు ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. అయితే అవతలి వ్యక్తి నుంచి స్పందన లేకపోవడంతో అతనికి పరిస్థితి అర్థమై ఉంటుందని కూటమిలోని యువకులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పుడీ బెట్టింగ్ వ్యవహారం వైరల్ కావడంతో వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహం చోటు చేసుకుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

'రంప' అభ్యర్థులకు ఎన్నిక(ల)ష్టాలో

(రంపచోడవరం): రంపచోడవరం మన్యం నియోజకవర్గ అభ్యర్థులకు ఇక్కడి భౌగోళిక పరిస్థితులు భారంగా మారాయి. రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంతో ఈ నియోజకవర్గం 6,430 చ.కిలో మీటర్లలో విస్తరించింది. 11 మండలాలు, 832 గ్రామాలుగా ఈ నియోజకవర్గం ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా 12,253 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉండగా, అందులో ఉన్న పాడేరు, అరకు వ్యాలీ, రంపచోడవరం అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. వాటిలో ఒక్క రంపచోడవరం నియోజకవర్గమే 6,430 చ.కి.మీటర్లలో విస్తరించగా, తక్కిన పాడేరు, అరకు వ్యాలీ సెగ్మెంట్లు రెండూ కలిపి 5,823 చ.కి.మీటర్లలో విస్తరించి ఉన్నాయి. రంపచోడవరం నియోజకవర్గంలోని ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఈ పరిస్థితులు అత్యంత భారంగా పరిణమించాయి. ఆయా అభ్యర్థులు ఈ నియోజకవర్గం మొత్తాన్ని చుట్టి రావాలంటే ఏడాది కాలమే పడుతుంది. కనీసం నియోజకవర్గంలోని మొత్తం 186 పంచాయతీలను కూడా పర్యటించలేని పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఇక్కడి అభ్యర్థులు రోడ్ షోలతోనూ, ర్యాలీలతోనే సరిపెట్టుకుంటున్నారు. ఇవి కూడా చాలా వరకూ మండల కేంద్రాలు, సమీపంలోని పంచాయతీల కేంద్రాలను దాటి అభ్యర్థులు వెళ్లలేని పరిస్థితి. ముఖ్యంగా తెలుగుదేశం, వైసీపీ అభ్యర్థుల కంటే, సీపీఎం అభ్యర్థి పర్యటించిన ప్రాంతాలే ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఆయా మండలాల నాయకులపైనే ఆయా పార్టీలు ఆధారపడి ప్రచారాన్ని సాగిస్తున్నాయి.



కత్తి వేలాడుతోంది..!



ఉద్యోగులు నిబంధనలు అతిక్రమిస్తే వేటే

మండపేట, మే 4: ఎన్నికల కోడ్ అమలులో ఉంది. చాలా నిబంధనలు కూడా అమలులోకి వచ్చాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులపై పూర్తి నిఘా ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల సంఘం వారిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయటంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసింది. వీడియో సర్వైలెన్స్, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీల ప్రచార సమయంలో వీడియో రికార్డింగ్ చేయిస్తుంది. అలా చేసిన రికార్డింగ్‌ను పరిశీలన బృందం అధికారులు వీక్షిస్తుంటారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు సిబ్బంది ప్రచారంలో పాల్గొన్నట్టు గమనిస్తే ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో సంబంధిత ఉద్యోగిపై వేటు వేయటం లేదా శాఖాపరమైన చర్యలు తీసుకుంటారు. అదే విధంగా సామాజిక మాధ్యమాలలో సైతం మీడియా మానిటరింగ్ బృందం ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతోంది. పార్టీలకు అనుకులంగా లేక ప్రతికూలంగా పోస్టులు పెట్టినా ఎన్నికల సంఘం చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుంది. ఉద్యోగులు ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తున్నట్టు ఆరోపణలు ఉండి ఆధారాలు లభిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవు. కేవలం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమకు కేటాయించిన బాధ్యతలు మినహాయించి హద్దులు దాటితే అలాంటివారిపై వేటు పడక తప్పదు.

ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ ప్రచారాల్లో పాల్గొనరాదు. పార్టీల కండువాలు కప్పుకోవటం నిషేధం, సామాజిక మాధ్యమాల్లో పార్టీలకు అనుకూలంగా పోస్టులు పెట్టకూడదు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఫలానా పార్టీకి ఓటు వేయాలనే సూచనలు చేయకుడదు. పార్టీల ఎన్నికల ప్రచార సభల్లో ఉద్యోగులెవరు పాల్గొనరాదు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎలాంటి పనులు చేపట్టకూడదు. ఆధారాలు లభిస్తే చర్యలు తప్పవు. ఎన్నికల వేళ ఉద్యోగులకు కేటాయించిన విధుల్లో తప్ప వేరే వాటిలో వేలుపెడితే అలాంటి వారిపై చర్యలు తప్పవు.

88 ఏళ్ల వయసులోనూ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కేతా మాణిక్యం

కె.గంగవరం, మే 4: మండుటెండను, వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా తన అభిమానాన్ని చాటుకుంటూ గోదావరి దాటి వచ్చి రామచంద్రపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి సుభాష్ విజయానికి ప్రచారం చేస్తుందో వృద్ధురాలు. అమలాపురానికి చెందిన 88ఏళ్ల కేతా మాణిక్యం రామచంద్రపురం కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌కు వీరాభిమాని. ఎప్పుడో ఆమె కుటుంబానికి చేసిన మేలును గుర్తుంచుకుని ఇప్పుడు తన అభిమానాన్ని చాటుకోవడానికి వృద్ధాప్యాన్ని, మండుటెండను పక్కనపెట్టింది. గోదావరి దాటుకుని వచ్చి కోటిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి సుభాష్‌ను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించింది. ఈవయస్సులో, ఈ ఎండల్లో వృద్ధురాలు చేస్తున్న ప్రచారాన్ని చూసిన ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

వ్యవసాయ పనుల ఎఫెక్ట్

రైతులు, వ్యవసాయ కూలీల కోసం సాయంత్రం వరకు అభ్యర్థుల నిరీక్షణ



మండపేట మండలంలో కోతలు కోస్తున్న వ్యవసాయ కూలీలు

మండపేట, మే 4: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచారం నిర్వహించే ప్రధాన పార్టీల అభ్యర్థులకు దాళ్వా వ్యవసాయ పనులు ఎఫెక్ట్ గట్టిగానే ఉంది. గ్రామాల్లో ప్రజలు వరి కోతలు ధాన్యం మాసుళ్లలో ఉండటం వేకువజామున వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి రావటంతో అభ్యర్థులు సాయంత్రం వేళ ప్రచారం చేసుకుంటున్నారు. వ్యవసాయదారులు పనులకు వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత వాళ్ల ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలలో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతుండటంతో ఆ ప్రభావం ఇక్కడ ప్రచారంలో కనిపిస్తోంది. మరోపక్క అభ్యర్థులను ఉష్ణోగ్రతలు భయపెడుతున్నాయి. అయితే ఎండలను లెక్క చేయకుండా గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ముందుకు కదులుతున్నారు. ఇక ప్రచారంలో పాల్గొనే వారికి చల్లటి మజ్జిగ, మంచినీళ్లతో పాటు శీతల పానీయాలు ఇచ్చి వచ్చిన వారి దాహార్తిని తీరుస్తున్నారు. మొత్తం మీద మేలో ఎన్నికలు అటు అభ్యర్థులకు ఇటు ప్రచారం కోసం వెళ్లే వారికి అగ్ని పరీక్షని చెప్పక తప్పదు.

బహిష్కరిస్తే..రీపోలింగ్ ఉండదు

సామర్లకోట, మే 4: ఏ కారణం చేతనైనా పోలింగ్ ప్రారంభం కావడం ఆలస్యం అయితే పోలింగ్ సమయాన్ని పెంచరు. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతిస్తారు. ఎంత రాత్రైనా సరే వారంతా ఓటు వేసే వరకూ పోలింగ్ ప్రక్రియకు అనుమతిస్తారు. పోలింగ్ కేంద్రంలో గాని, కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో గానీ అభ్యర్థితో బాటు ఏ వ్యక్తీ కూడా ఫలానా గుర్తు వ్యక్తికి ఓటు వేయాలని ప్రచారం చేయడం శిక్షార్హం. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, సెక్షన్ 130 ప్రకారం నేరం. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏమైనా కారణాలతో ఓటింగ్‌ను బహిష్కరిస్తే రీపోలింగ్ నిర్వహించరు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడానికి గన్‌మెన్‌కు అనుమతి లేదు. ఒక వేళ ఓటు వేసేందుకు గన్‌మెన్ వస్తే తన ఆయుధాన్ని బయట ఉన్న పోలీసుల వద్ద ఉంచి ఓటు వేసి తిరిగి వచ్చి తన ఆయుధాన్ని తీసుకోవాలి. ఓటు వేసే సమయంలో ఫొటోలు తీయడం, వీడియో చిత్రీకరణ నేరం. ఇది రహస్య ఓటింగ్‌కు భంగం కలిగిస్తుంది.



మధురపూడి విమానాశ్రయం

మధురపూడి విమానాశ్రయం

ఉభయగోదావరి జిల్లాలకు తలమానికంగా ఉన్న రాజమహేంద్రవరం విమానాశ్రయం రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం మధురపూడిలో ఉంది. ఇక్కడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, దేశంలో వివిధ ప్రాంతాలకు విమాన సర్వీసులు ఉన్నాయి. నిత్యం వందలాది మంది ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుతున్నారు..

రాజానగరం నియోజకవర్గం



రాజానగరం నియోజకవర్గానికి ఎన్నో విశిష్టతలు ఉన్నాయి. 2009లో నియోజకవర్గాల పునఃవ్యవస్థీకరణలో భాగంగా రాజానగరం నియోజకవర్గం ఏర్పడింది. అంతకుందు 1952 నుంచి 2009 వరకు ఇది బూరుగుపూడి నియోజకవర్గంగా ఉండేది. కోరుకొండలో 1000 ఏళ్ల చారిత్రాత్మక లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఉంది. కాపవరం గ్రామంలో 1వ శతాబ్దం నాటి బౌద్ధ క్షేత్రం ఉంది. రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామం పక్షుల వలస కేంద్రంగా మారింది. రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామం పక్షుల వలస కేంద్రంగా మారింది. రాజమహేంద్రవరం విమానాశ్రయం కోరుకొండ మధురుపూడి గ్రామంలో ఉంది. అదే విధంగా రాజానగరం నియోజకవర్గాన్ని 3 ప్రాంతాలుగా పిలుస్తారు. రాజానగరం మండలాన్ని చాగల్నాడు ప్రాంతంగా, సీతానగరం ప్రాంతంగా ఏటిగట్టు ప్రాంతం అంటారు. కోరుకొండ ప్రాంతాన్ని ఏజెన్సీకి ముఖ ద్వారంగా మెట్ట ప్రాంతంగా పిలుస్తారు. సీతానగరం మండలం పచ్చని పంట పొలాలు, చెరుకు తోటలు ఉంటే రాజానగరం మండలంలో వివిధ రకాల ఫలవృక్షాలు, పండ్లుకు ప్రసిద్ధికి. అదే విధంగా కోరుకొండ మెట్ట ప్రాంతం వరి, మామిడి, జీడిమామిడికి ప్రసిద్ధి. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈ నియోజకవర్గంలోనే ఉంది. రాష్ట్రంలో నెంబర్ వన్ ఇసుక సీతానగరం మండలం వంగలపూడి రేవులో లభిస్తుంది. అదే విధంగా ఈ నియోజకవర్గంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు, ఏజెన్సీ గ్రామాలు, హోల్‌సేల్ పండ్ల వ్యాపారాలకు ప్రసిద్ధి చెందింది.

● (కోరుకొండ)

లక్ష్మీనరసింహుని ఆలయం



1000 సంవత్సరాలకు పైగా చారిత్రక నేపథ్యం ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం రాజానగరం నియోజకవర్గంలో ఉంది. ఇక్కడ స్వామి వారి కొండపై స్వయంభుగా 13వ శతాబ్దంలో వెలిసారు. కోరిన కోర్కెలు తీర్చేస్వామిగా వేలాది ఎకరాల భూమి గల భూస్వామిగా శ్రీ నరసింహ స్వామికి ఘనమైన చరిత్ర ఉంది.



వలస పక్షుల విడిది కేంద్రం

ఈ నియోజకవర్గంలో పుణ్యక్షేత్రం గ్రామం వలస పక్షుల కేంద్రంగా ఉంది. సైబీరియన్ వలస పక్షుల విడిది కేంద్రంగా ఉంది. జూన్, జూలై లో ఇక్కడకు వచ్చే పక్షులు ఇక్కడే గుడ్లుపెట్టి పొదిగి డిసెంబర్‌లో తిరిగి వెళతాయి. ఈ వలస పక్షులను ఈ గ్రామంలో పుట్టింటికి వచ్చే ఆడబిడ్డగా జాగ్రత్తగా చూసుకుంటారు.రాజమహేంద్రవరానికి ఈ గ్రామం 7 కిలోమీటర్ల దూరంలో ఉంది.



పండ్ల మార్కెట్

రాజానగరం మండలంలో సుమారు 2 వేల హెక్టార్లలో అటవీ ప్రాంతం ఉంది. లాలాచెరువులో ఏపీ ఫారెస్ట్ అకాడమీ ఉంది. ఇక్కడ మామిడి, జీడిమామిడి సీతాఫలం, నిమ్మ, నారింజ, సపోట, బత్తాయి వంటి అనేక రకాల సీజనల్ పండ్లు పుష్కలంగా లభిస్తాయి. సుమారు 5 వేల హెక్టార్లలో పండ్ల తోటలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే దివాన్ చెరువు హోల్‌సేల్ పండ్ల వ్యాపారానికి కేంద్రంగా మారింది. ఇక్కడ పండే సీతాఫలాలకు దేశ రాజధాని ఢిల్లీలో మంచి డిమాండ్ ఉంది.

బూరుగుపూడి నుంచి..

2009 నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ నియోజకవర్గాన్ని బూరుగుపూడి నియోజకవర్గంగా పిలిచేవారు. అప్పట్లో బూరుగుపూడి నియోజకవర్గంలో కోరుకొండ, సీతానగరం, గోకవరం మండలాలు ఉండేవి. రాజానగరం మండలం కడియం నియోజకవర్గంలో ఉండేది. మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా 1952లో బూరుగుపూడి నియోజకవర్గం ఏర్పడింది. మొదటిసారి ఎమ్మెల్యేగా సీతానగరం మండలం వంగలపూడి గ్రామానికి చెందిన నీరు కొండ వెంకటరామారావు కృషికా లోక్‌పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. అప్పట్లో ఆయన వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. తదుపరి 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఆ తర్వాత 1957లో ఏర్పడిన శాసన సభకు ద్విసభ్య నియోజకవర్గంగా బూరుగుపూడి, కోరుకొండ నియోజకవర్గాలు ఉండేవి. బత్తిన సుబ్బారావు కోరుకొండ నుంచి ఇండిపెండెంట్‌గాను, నీరుకొండ వెంకట రామారావు సతీమణి నీరుకొండ వెంకటరత్నమ్మ కృషికా లోక్ పార్టీ తరపున ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా ఉన్న నీరుకొండ వెంకట రామారావు కృషికా లోక్ పార్టీ అకాలమరణం చెందడంతో ఏకగ్రీవంగా 1957లో ఆయన భార్య నీరుకొండ వెంకటరత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1962లో బత్తిన సుబ్బారావు కాంగ్రెస్ అభ్యర్థిగా బూరుగుపూడి నియోజకవర్గాన్ని, కాండ్రు వీరన్న కోరుకొండ నియోజకవర్గం(కాంగ్రెస్) ఇద్దరు సభ్యులు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 1967లో కడియం నియోజకవర్గం ఏర్పడింది. త్రిసభ్య నియోజకవర్గాలు రద్దు అయ్యాయి. బూరుగుపూడి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కాండ్రు వీరన్న మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1972లో కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్పు రామచంద్రరావు కాంగ్రెస్ అభ్యర్థిగా (అప్పట్లో కాంగ్రెస్ పార్టీ గుర్తు ఆవుదూడ ఉండేది) విజయం సాధించారు. 1978లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది. ఇందిరా కాంగ్రెస్ హస్తం గుర్తుపై రాజానగరం మండలం దివాన్‌చెరువు గ్రామానికి చెందిన వర్రే పద్మరాజు ఇందిరా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. తదుపరి 1983లో టీడీపీ ఆవిర్భావం జరిగి బూరుగుపూడి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పెందుర్తి సాంబశివరావు విజయం సాధించారు. 1985లో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో తిరిగి పెందుర్తి సాంబశివరావు టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. 1989లో కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన బదిరెడ్డి అప్పన్నదొర కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్పు వెంకట రామకృష్ణ టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో కోర్పు వెంకట రామకృష్ణ సతీమణి కోర్పు అచ్చియాంబ టీడీపీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో కాకినాడకు చెందిన చిట్టూరి రవీంద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బూరుగుపూడి నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. బూరుగుపూడి నియోజకవర్గం కనుమరుగై రాజానగరం నియోజకవర్గం ఆవిర్భవించింది. పూర్వం బూరుగుపూడి నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం మండలాలను రాజానగరం నియోజకవర్గంలో కలిపారు. గోకవరం మండలాన్ని జగ్గంపేట నియోజకవర్గంలో కలిపారు.

విద్య, వ్యాపార, ఆధ్యాత్మిక కేంద్రం

కాపవరం బౌద్ధ స్థూపం

కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో గల పాండవుల కొండ 1వ శతాబ్దం నాటి కొండ. బౌద్ధ స్థూపాల్లో ఆరామాలు ఉన్నాయి. ఇది కేంద్ర పురావస్తు పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఉంది. ఇది పర్యాటక ప్రాంతంగా ఉంది.

రియల్ ఎస్టేట్ కేంద్రంగా..

నియోజకవర్గం రాజమహేంద్రవరానికి చేరువలో ఉండటం వల్ల ఇక్కడ రియల్‌ఎస్టేట్ వ్యాపారం బాగా విస్తరించింది. పెద్ద పెద్ద విస్తీర్ణంలో లేఅవుట్లు వేస్తున్నారు. ఈ కారణంగానే నియోజకవర్గంలోని 11 గ్రామపంచాయతీలను రాజమహేంద్రవం నగర పాలకసంస్థలో విలీనం చేశారని చెప్పవచ్చు.

ఎడ్యుకేషనల్ హబ్



రాజానగరం నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా మారింది. తెలుగురాష్ట్రాల్లో అత్యధిక కళాశాలలు కలిగిన ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఇక్కడుంది. అనేక ఇంజనీరింగ్, ఫార్మసీ, వైద్యకళాశాలలు, ఇతర ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నియోజకవర్గంలో ఉన్నాయి.

మోదీ పరమవీర భక్తుడు జగన్

- అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేశాడు
- సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వడ్డే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాదీశ్వరరావు

రాజమహేంద్రవరం సిటీ, మే 4: ప్రధాని నరేంద్ర మోదీ పరమవీర భక్తుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వడ్డే శోభనాదీశ్వరరావు అన్నారు. రాజమహేంద్రవరం కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో మోదీ తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడా అమలుకాని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రాష్ట్రంలో జగన్ అమలు చేసి మోదీ పట్ల విశ్వాసాన్ని చాటుకున్నాడు. రాష్ట్రంలో ప్రజలకు ముఖ్యంగా రైతులకు చాలా అన్యాయం చేశాడన్నారు. దీనివల్ల ప్రజల ఆస్తులతోపాటు రైతుల భూములు కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా కట్టబెడతారన్నారు. దేశ సంపదను అంబానీ, అదానీలకు ప్రధాని మోదీ దారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. దేశంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, జాతీయ రహదారులు ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు ప్రధాని మోదీ దారాదత్తం చేస్తున్నాడని చెప్పారు. దేశంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మహాశయుడు ప్రజలకు కల్పించిన ఆయుధం ఓటు హక్కు అని దానిని వినియోగించి ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ దేశలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కె.విజయరావు, డీవీఎస్ఎస్ వర్మ, బి.శ్రీనివాస్, మనోరమా, కాంగ్రెస్ అభ్యర్థు లు బోడా వెంకట్ (రాజమండ్రిసిటీ), బాలేపల్లి మురళీధర్ (రూరల్), అరిగెల అరుణకుమారి (కొవ్వూరు), మార్టిన్ లూథర్ (గోపాలపురం), ఎం.శ్రీనివాసరావు (రాజానగరం) తదితరులు పాల్గొన్నారు.

ఫోన్‌లో స్టేటస్ చూసి
జనసేన కార్యకర్తను కొట్టిన వైసీపీ కార్యకర్త

- సీతానగరంలో కేసు నమోదు

సీతానగరం, మే4: ఎన్నికల వేళ వైసీపీ నాయకుల అకృత్యాలు పెరుగుతున్నాయి. ఇనుగంటివారిపేటలో వైసీపీ నాయకుల ప్రోద్బలంతో ఒక వైసీపీ కార్యకర్త జనసేన కార్యకర్తపై దాడికి తెగ బడ్డాడు. రాజానగరం మండలం ఎర్రవరం గ్రామంలో శుక్రవారం రాత్రి రాజానగరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా రోడ్ షో చేస్తున్న సందర్భంగా జనసేన కార్యకర్తలు జనసేన జెండాలతో పవన్ కల్యాణ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఆ దృశ్యాలు వాట్సప్‌లలో చక్కర్లుకొడుతున్నాయి.ఇదిలా ఉండగా ఆ దృశ్యాలను సీతానగరం మండలం ఇనుగంటివారిపేటకు చెందిన జనసేన కార్యకర్త వరదా తరుణ్ తన వాట్సప్ స్టేటస్‌లో పెట్టుకున్నాడు. అది చూసిన అదే గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కొండాటి దుర్గాప్రసాద్ శనివారం ఉదయం ఫోన్ చేసి పచ్చిబూతులు తిడుతూ చంపుతానని బెదిరించి భయభ్రాంతులకు గురిచేశాడన్నాడు. అనంతరం వెం టనే ఇనుగంటివారిపేట రమ్మని చెప్పడంతో వెళ్లగా నన్ను పది మందిలో చెంపపై కొట్టి స్టేటస్ ఎందుకు పెట్టుకున్నావురా అంటూ బెదిరించాడన్నాడు. అక్కడ ఉన్నవారు అడ్డుపడినా ఆగకుండా బ్లేడ్ పట్టుకుని తిరుగుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని.. తనకు రక్షణ కావాలంటూ సీతానగరం పోలీస్ స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీతానగరం ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

దేవీపట్నం, మే 4: అల్లూరి సీతారామరాజుజిల్లా ఎస్పీ తూహిన్‌సిన్హా ఆదేశాల మేరకు రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహల్లి పర్యవేక్షణలో దేవీపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫజుల్లాబాద్, ఇందుకూరు, ఇందుకూరుపేట గ్రామాల్లో సివిల్, కేంద్ర భద్రతా బలగాలు ఫ్లాగ్‌మార్చ్‌లను నిర్వహించారు. రంపచోడవరం సీఐ వాసా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి అపోహలకు గురికావద్దని, నిర్భయంగా ప్రజలంతా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు.

భూములను లాగేసుకునే చట్టంలా ఉంది

దేశంలో ఎక్కడా లేని యాక్ట్‌ను ఏపీలో అమలు చేయడం దారుణం

న్యాయవాదుల సెమినార్‌లో న్యాయ నిపుణుల ఆందోళన

మండపేట, మే 4: దేశంలో ఎక్కడా అమలులో లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఏపీలో అమలు చేయడం దారుణమని, ప్రజల ఆస్తులు, భూములకు భద్రత లేకుండా పోయిందని ప్రముఖ న్యాయవాది బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన రికార్డుల పత్రాలను ప్రభుత్వం వద్ద ఉంచుకుని వాటి జిరాక్సు పత్రాలు ప్రజలకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలో ఉంటే ఇక వాటికి రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. మండపేట పట్టణంలో శనివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై న్యాయవాదులు సెమినార్ న్యాయవాది వేగుళ్ల రామ్మోహన్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. సెమినార్‌కు ప్రముఖ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశంలో ఎక్కడా అమలు చేయని ల్యాండ్ టైటిల్ యాక్టు విధానం తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో మినహా ఈ యాక్టు అమలులో లేదన్నారు. ఇపుడు పథకం ప్రకారం ప్రభుత్వం ఏపీలో అమలు చేస్తుందన్నారు. ఇప్పటివరకు భూహక్కు యాజమాన్యపు హక్కులు న్యాయస్థానం పరిధిలో నిర్ణయించే వారన్నారు. ఇక నుంచి న్యాయస్థానాలకు బదులుగా ప్రభుత్వ రెవెన్యూ శాఖ అధికారులు చేతుల్లోనే ల్యాంట్ టైటిలింగ్ యాక్టు ఉంటుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో రైతులు, సామాన్య ప్రజలు కంప్యుటర్‌పై అవగాహన లేని వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి దుర్మార్గపు యాక్టును తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులతో సహ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు సహకారం ఉంటే చాలు ఆక్రమణదారులు. ల్యాండ్ మాఫియాలకు ఈ యాక్టు ఎంతగానో మేలు చేసే విధంగా ఉంటే హక్కుదారులకు మాత్రం చిక్కులు తెచ్చే విధంగా ఉందన్నారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు ప్రముఖులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో చట్టం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించే బాధ్యతను అందరూ తీసుకోవాలని నేతలు సూచించారు. సమావేశానికి హాజరైన కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వైసీపీ తీసుకువచ్చిన ఈ భూహక్కు చట్టాన్ని రద్దుచేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇదే విషయాన్ని తమ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన విషయాన్ని వేగుళ్ల గుర్తు చేశారు.



వైసీపీని ఓడిద్దాం..అమరావతిని నిర్మిద్దాం పోస్టర్ల ఆవిష్కరణ

వైసీపీని ఓడిద్దాం అమరావతిని నిర్మిద్దాం పోస్టర్ల విడుదల

మండపేట పట్టణంలో శనివారం న్యాయవాదులు రూపొందించిన వైసీపీని ఓడిద్దాం, అమరావతిని నిర్మిద్దాం వాల్‌పోస్టర్లను న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నపల్లి సత్యనారాయణ, న్యాయవాదులు, గుణ్ణం వీరవెంకటసత్యనారాయణ, కోటిపల్లి సాయిరాం, దూళి జయరాజు, కప్పల సునీల్‌కుమార్, చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శిరోముండనం కేసు తీర్పుపై
ప్రభుత్వం క్రాస్ అప్పీల్‌కు వెళ్లాలి

దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్



జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న ఐక్య వేదిక ప్రతినిధులు

అమలాపురం టౌన్, మే 4: వెంకటాయపాలెం శిరోముండనం కేసులో ముద్దాయిలకు ట్రయల్ కోర్టు విధించిన శిక్ష నేర తీవ్రతకు సరితూగేలా లేదని విశాఖ దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు ఆరోపించారు. శిక్షను రద్దు చేయాలని నేరస్తులే హైకోర్టును ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. తోట త్రిమూర్తులు అప్పీలుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రాస్ అప్పీల్ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. శిరోముండనం కేసులో బాధితులైన కె.చినరాజు, సీహెచ్ పట్టాభిరామయ్య, వివిధ ప్రజా సంఘాలతో కలిసి శనివారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాధితులతో కలిసి డాక్టర్ వెంకటరావు, మానవహక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ మాట్లాడారు. ప్రభుత్వమే నేరస్తులకు కొమ్ముకాస్తే సామాన్యులకు దిక్కెవరని ప్రశ్నించారు. శిరోముండనం కేసులో జైలుశిక్ష పడిన తోట త్రిమూర్తులకు ఎమ్మెల్యే సీటు ఇచ్చి వైసీపీ తన నైజాన్ని చాటుకుందని విమర్శించారు. ప్రభుత్వ సహకారంతోనే తోట త్రిమూర్తులు హైకోర్టులో అప్పీలుకు వెళ్లారని ఆరోపించారు. అధికార యంత్రాంగం అట్రాసిటీకి పాల్పడితే చట్టప్రకారం తీవ్రంగా పరిగణిస్తారని అదే ఎమ్మెల్యే హోదాలోనే త్రిమూర్తులు అట్రాసిటీ నేరానికి పాల్పడడం వల్ల శిక్షలు మరింత తీవ్రంగా ఉండాలన్నారు. కానీ ట్రయల్ కోర్టు కేవలం 18 నెలలు సాధారణ శిక్ష విధించంతో ఆ తీర్పుపై ప్రభుత్వం క్రాస్ అప్పీలుకు వెళ్లాలని డిమాండు చేశారు. అనంతరం ఎస్పీ ఎస్.శ్రీధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విదసం ఐక్యవేదిక సహాయ కన్వీనర్ బళ్ల కుమార్, కె.రాము, మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జె.సత్తిబాబు, కొండేపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో రత్నగిరి కిటకిట

అన్నవరం, మే 4: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఇటీవల పది, ఇంటర్ పరీక్షలు ఫలితాలు వెలువడడంతో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ తల్లి దండ్రులతో స్వామిని దర్శించి మెక్కులు చెల్లించుకున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు స్వామి సన్నిధికి చేరుకుని వ్రతాలాచరించారు. ఎండ నుంచి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు అధికారులు మజ్జిగ పంపిణీ చేస్తూ పలుచోట్ల తాటాకు పందిళ్లను వేయించారు. శనివారం ఒక్కరోజు వివిధ విభాగాల ద్వారా సుమారు రూ.35 లక్షలు ఆదాయం లభించింది.



వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

నేడు హీరో సాయిధరమ్‌తేజ్ రోడ్‌షో

పిఠాపురం, మే 4: పిఠాపురం నియోజకవర్గంలో మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ ఆదివారం రోడ్‌షో నిర్వహించనున్నారు. పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌లకు మద్దతుగా పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో పర్యటించనున్నట్లు జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి. ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాత కందరాడ నుంచి రోడ్‌షో ప్రారంభించి కొత్త కందరాడ, కుమారపురం, చిత్రాడ, చినజగ్గంపేట, తాటిపర్తి, వన్నెపూడి, కొడవలి గ్రామాల మీదుగా రోడ్‌షో సాగనున్నది. పవన్ తరఫున సాయిధరమ్‌తేజ్ నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, మెగా అభిమానులు విజయవంతం చేయాలని నేతలు కోరారు.

నేడు రాజమహేంద్రవరంలో శెట్టిబలిజ, గౌడ ఆత్మీయ సమావేశం

రాజమహేంద్రవరం సిటీ, మే 4 :రాజమహేంద్రవరం జేకే గార్డెన్స్ సమీపంలోని ఖాళీ స్థలంలో ఆదివారం సాయంత్రం 4గంటలకు శెట్టిబలిజ గౌడ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, శెట్టిబలిజగౌడ శ్రీసయన, యాత సంఘం నేత రెడ్డి మణేశ్వరరావులు తెలిపారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రాజమహేంద్రవరం సిటీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, ఏడు నియోజకవర్గాల కూటమి అభ్యర్థులు జిల్లా వ్యాప్తంగా ఉన్న సంఘీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. వైసీపీ వాళ్లు అర్థంచేసుకోవాల్సింది ఏమిటంటే బీసీలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించి టీడీపీ, అన్న ఎన్టీఆర్, చంద్రబాబు అనేది గుర్తుంచుకోవాలన్నారు. టీడీపీ నుంచి శెట్టిబలిజ, గౌడ, శ్రీశైన, యాత కులాలకు సమప్రాధాన్యం ఇచ్చారన్నారు. కూటమికే తామంతా కట్టుబడి వున్నామన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో సంఘీయులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాదా, సంఘం నాయకులు కట్టా సత్యనారాయణ, సంఘం ఉపాధ్యక్షుడు సూరంపుడి శ్రీహరి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు బుడ్డిగ రవి, చింతపల్లి నాని, మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ, కడలి వెంకటేశ్వరావు, చంటి, డి.నాగేశ్వరరావు, బుజ్జి, సత్తిబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు


బీఎస్పీ ఎన్నికల ప్రచారం



కడియంలో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

కడియం/రాజమహేంద్రవరంరూరల్, మే 4: బీజేపీ విజయం సాధిస్తే మణిపూర్ తరహా సంఘటనలు ప్రతీ రాష్ట్రంలో పునరావృతం అవుతాయని, అలా జరగకుడా ఉండాలంటే బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటేయాలని బహుజనసమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని బీఎస్పీ రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి పడమట గణేష్‌రావు, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి సూరిబాబులు అన్నారు. శనివారం కడియం అంబేడ్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మూడో సారి అధికారంలోకి వచ్చి బీజేపీ మనువాద భారతదేశంగా మారుస్తామంటుందని, దీంతో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడనుందని, దానిని అడ్డుకోవాలంటే బహుజన్ సమాజ్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఇసుకపట్ల రాంబాబు, కొంకి రమేష్, జిత్తుగ రాజేష్, కె. సుధాకర్, మోర్త మోహనకృష్ణ, దళిత నాయకుడు నక్కా వెంకటరత్నం రాజు పాల్గొన్నారు.

కాలువలోకి దూకిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



కడియం, మే 4: కడియం మండలం వేమగిరిలో గత నెల 27వ తేదీన సు మారు 45 నుంచి 55 సంవత్సరాలు ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి కాలువలోకి దిగితే అది గమనించిన స్థానికులు అతన్ని రక్షించారు. వైద్యం కోసం పోలీసులు అతన్ని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఈనెల 3వ తేదీన ఆ గుర్తు తెలియని వ్యక్తి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో ఉంచారని, సదరు వ్యక్తి వివరాలు తెలిస్తే కడియం పోలీసుస్టేషన్‌లోగాని, 94415 64028లో గాని తెలియపర్చాలని పోలీసులు తెలిపారు.

ఇన్సులిన్ సిరంజీలు అందజేత

నల్లజర్ల, మే 4: నల్లజర్లకు చెందిన ఆర్యవైశ్య నేత సునీల్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్సులిన్ సిరంజీలు అందించారు. ప్రజలకు వైద్య సేవలందించేందుకు సిరంజీల కొరత ఉందని వైద్యులు చెప్పడంతో శనివారం ఆయన సిరంజీలను వైద్యుడు తెల్లం గంగాధర్‌కు అందించారు. ఆయన వెంట వాసవీ క్లబ్ రాష్ట్ర కోశాధికారి చీమకుర్తి కృష్ణకిషోర్, జీవీవీ ప్రసాద్ ఉన్నారు.

మీనానగరంలో శ్రీముత్యాలమ్మ జాతర

చాగల్లు, మే 5: మండలంలోని మీనానగరం గ్రామదేవత శ్రీముత్యాలమ్మ జాతర వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. గ్రామంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ, విశేష పూజలు చేశారు. శనివారం అమ్మవారికి బలిచేట ఊరేగింపు గరగ నృత్యాలు, బ్యాండు మేళాలతో నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించుకోవడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

గోపాలపురం, మే 4: గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతిఒక్కరికి చట్టా లపై అవగాహన అవసరమని కొవ్వూరు రెండో అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.సాయికృష్ణ అన్నారు. మండలంలోని కరగపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ కరగపాడు ఎటువంటి వివాదాలు, కోర్టు కేసులు లేని గ్రామంగా నిలిచిందన్నారు. అందువల్లే ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు చట్టాల పట్ల అవ గాహన కలిగించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. చిన్న చిన్న సమస్యలు ఎదురైనప్పుడు పోలీస్ స్టేషన్లకు వెళ్ళకుండా గ్రామంలోనే పెద్దల సమక్షంలో మాట్లాడుకోవడం ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించి వాటికి లోబడి నడుచుకోవాలన్నారు. న్యాయవాదులు తారాకుమారి, చంద్రశేఖర్, ఎస్ఐ కె.సతీష్‌కుమార్, సర్పంచ్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

రాజమహేంద్రవరం సిటీ, మే 4: రాష్ట్రంలో రైతులు, బలహీన, వెనుకబడిన వర్గాలు, మైనార్టీల జీవితాల్లో వెలుగు నింపాలంటే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేసి గెలిపించాలని రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. రాజమహేంద్రవరంలో పలు ప్రాంతాల్లో శనివారం ఆయన సిటీ అభ్యర్థి బోడా వెంకట్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పేద, మధ్యతరగతి ప్రజలకు, రైతులకు, కార్మికులకు, కూలీలకు చేసే సంక్షేమాలకు సంబంధించిన 9 గ్యారెంటీల మేనిఫెస్టో కరపత్రాలను అందించి వివరించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపిస్తే రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నిడిపిస్తుందన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్రలో దేశంలో ప్రజలు పడుతున్న కష్టాలను స్వయంగా చూశారని పదేళ్లుగా ప్రజలు పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని దేశ సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య రక్షణ దిశగా అనేక కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంతా గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే జరిగిందన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, సిటీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోడా వెంకట్‌కు హస్తం గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని కోరారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న గిడుగు రుద్రరాజు, బోడా వెంకట్

వైసీపీ హయాంలో 27 ఎస్సీ, ఎస్టీ పథకాలు రద్దు

టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి

కడియం/ రాజమహేంద్రవరంరూరల్ మే 4:కడియం మండలం వెంకయ్యపేటలో శనివారం రూరల్ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ముందుగా గణపతి ఆలయంలో పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో పథకాలను వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎస్సీ, ఎస్టీలకు చెందిన 27 పథకాలు రద్దు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ నిధులు ప్రక్కదారి పట్టించారన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయగా ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ ఇన్‌చార్జి పాటంశెట్టి రాంజీ, టీడీపీ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకలు గెడ్డం శివ, బొర్సు శేషగిరి, పాటంశెట్టి సుబ్బారావు, బోడపాటి గోపి, గట్టి వెంకన్నబాబు, గట్టి సుబ్బారావు, పంతం గణపతి ముత్తాబత్తుల విజయ, బొర్సు వెంకటేశ్వరరావు, పల్ల సూర్య, వీది సాయి, వారా నాగేష్, యాతం కాళీ, అయితిరెడ్డి గంగ పాల్గొన్నారు. అనంతరం కడియపులంక పూలమార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు పార్టీలో చేరారు. గోరంట్ల వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

- హుకుంపేట ఎస్సీ కాలనీ, డీఎస్ఆర్‌నగర్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరంట్ల బుచ్చయ్యచౌదరి కుమార్తెకంఠమనేని శిరీష పాల్గొన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు దుద్దుపూడి రామకృష్ణ, పెండ్యాల రామకృష్ణ, దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, మజ్జి పద్మ, మత్యేటి ప్రసాద్, చొప్పా చిన్నారావు, కరుటూరి శ్రీనివాసరావు తదితరులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. కంఠమనేని శిరీష మాట్లాడుతూ గోరంట్ల విజయం సాధిస్తేనే రూరల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు బొప్పన నాగేశ్వరరావు, కంటిపూడి చౌదరి, బాబూఖాన్, పెండ్యాల సూరిబాబు, బొప్పన సతీష్‌చౌదరి, ఎలమాటి రామకృష్ణ, కోటిపల్లి చంద్రశేఖర్, బిందు, రాణి, వల్లేపల్లి బలరామ్, దుద్దుపూడి టింకు, కంటిపూడి బాబి, పోతుల సత్తిబాబు, యార్లగడ్డ వెంకన్న, సుబ్రహ్మణ్యం, శ్రీను, వేణు, అఖిల్, జనసేన నాయకులు షేక్ అమీనా అరుణాచౌదరి, ఇంటి తాతాజీ, సోము వినాయక్, పోతు రాజేష్, బీజేపీ నాయకులు సిద్దని వెంకట్, ముద్రగడ సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.



వెంకయ్యపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఉమ్మడి అభ్యర్థి గోరంట్ల



హుకుంపేటలో ప్రచారం చేస్తున్న గోరంట్ల కుమార్తె శిరీష





కడియపులంక అంతరాష్ట్ర పూలమార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న గోరంట్ల, పూలవ్యాపారులతో బుచ్చయ్యచౌదరి

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఏజెన్సీ సమాచారం

ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

● రంపచోడవరం కూటమి అభ్యర్థి మిరియాల శిరీషదేవి



ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి శిరీష

దేవీపట్నం, మే 4: ఎన్డీఏ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని రంపచోడవరం కూటమి అభ్యర్థి మిరియాల శిరీషదేవి, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. మండలంలో ఫజుల్లాబాద్ గ్రామం నుంచి ఇందుకూరుపేట, ఇందుకూరు, ఎం.రావిలంక పునరావాస కాలనీల్లో రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఫజుల్లాబాద్‌లో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. భారీ సంఖ్యలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరుకావడంతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. అభ్యర్థి కోసం కొన్ని రోజుల వరకు నాయకుల్లో గందరగోళ పరిస్థితి నెలకొన్న తరుణంలో ఊహించని రీతిలో నాయకులు, కార్యకర్తలు హాజరై రోడ్‌షోను విజయవంతం చేసి ప్రచారానికి మద్దతుగా నిలిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందలేదన్నారు. కూటమి అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో కంబాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మరిచెట్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెహర్‌బాబు, రాష్ట్ర నాయకులు నగేష్, బాబురావు, అరకు పార్లమెంటు నాయకులు ముచ్చు నాగేశ్వరరావు, మండల నాయకులు ముచ్చు త్రిమూర్తులు, హరిశ్చంద్రుడు, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటా ప్రచారం

మోతుగూడెం, మే4: చింతూరు మండలం కొత్తపల్లిపంచాయతీ సుకుమామిడి గ్రామంలోని 362 బూత్‌లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యరిజిథి మిరియాల శిరీషదేవి ఎన్నికల గుర్తు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు కరపత్రాలు పంచుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇన్‌చార్జ్ మల్లెల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఒబిళ్ళ నేని నరసింహారావు, బూత్ ఇన్‌చార్జ్ పల్లాల రమణరెడ్డి, కొండ్ల లింగారెడ్డిపాసిరమణ, పల్లాల రాణి, అందాల బుల్లిరెడ్డి, పల్లాల రామిరెడ్డి, కొండ్ల పోతిరెడ్డి, పల్లాల బాబుల్ రెడ్డి,బంధం కన్నయ్య, బంధం బ్రహ్మయ్య నాయకులు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

కూనవరం, మే4: జనసేనలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు చేరారు. పవన్‌కల్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేనలో చేరినట్లు పొట్లవాయిగూడెం కార్యకర్తలు తెలిపారు. మండలంలో పార్టీ ఎదుగుదలకు తమ వంతు కృషిచేస్తామన్నారు. రానున్న కాలంలో జనసేనను బలోపేతం చేయడానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు దాసరి నరేంద్ర, కూనవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ హేమంత్, బందారు సాంబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

కూనవరం, మే4: మండల కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా యూటీఎఫ్ మండల కార్యదర్శి పాయం కన్నారావు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు మే 13న జరుగుతుండడంతో సిబ్బంది నుంచి పోస్టల్ బ్యాలెట్లను గతంలో మాదిరిగానే మండల కేంద్రంలో వినియోగించే విధంగా పెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటి వద్దే ఓటు వేశారు...

● మండలంలో 19 మంది హోం ఓటింగ్‌కు గుర్తింపు

● ఈ ఎన్నికల్లో తొలిసారి అమలు చేసిన కేంద్ర ఎన్నికల కమిషన్

ఎటపాక, మే4: నడవలేనివారు, దివ్యాంగులు, మంచంపట్టిన ఓటర్లకు ఈ సారి ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించింది. ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో బాగంగా శనివారం ఎటపాక మండలంలో హోం ఓటింగ్‌ను అమలు చేశారు. పలు గ్రామాల్లో నడవలేనివారు, దివ్యాంగులు, వయో వృద్ధులు, మంచంపట్టిన ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో 19 మంది ఓటర్లు ఇటీవల ఎన్నికల అధికారులకు హోంఓటింగ్ వేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఎన్నికల అధికారులు మండలంలో మొత్తం 19 మంది హోం ఓటర్లను గుర్తించి, వారితో బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేయించారు. హో ఓటింగ్ విధులకు ఎన్నికల అధికారులు రెండు టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఈఎన్నికల్లో తొలిసారి హోం ఓటింగ్ ఏర్పాటుకు కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవడంతో ఈ ఓటర్లకు ఊరట లభించింది.

మోతుగూడెంలో ఓటు హక్కు వినియోగం



ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగులు

మోతుగూడెం, మే4: ఎలక్షన్ కమిషన్ మొట్టమొదటి సారిగా దివ్యాంగులకు వికలాంగులకు ఇంటి దగ్గర బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించింది. దీనిలోభాగంగా చింతూరు మండలం మోతుగూడెంలో 24సంవత్సరాల చిన్నగణేష్ ఇంటివద్ద నుంచి ఓటు హక్కును బ్యాలెట్ బాక్స్ ద్వారా ఉపయోగించుకున్నాడు. రెండో ఓటు 27సంవత్సరాల వాక కిషోర్ దివ్యాంగుడు, అర్థోపేషెంట్ అయినందున ఇంటి వద్దనుంచి ఓటు హక్కును బ్యాలెట్ బాక్స్ ద్వారా ఉపయోగించుకున్నాడు. మోతుగూడెంలో రెండు ఓట్లు వికలాంగులు ఇంటి వద్ద నుంచి వేయడం ఇదే మొట్టమొదటిసారి. ఈ కార్యక్రమానికి ఎలక్షన్ సిబ్బంది స్వయంగా వచ్చి అభ్యర్థులు ఇంటి వద్దకు వెళ్లి ఓట్లను బ్యాలెట్ బాక్స్ ద్వారా తీసుకుని ఎలక్షన్ కమిషనర్‌కు అందజేస్తామని ఎలక్షన్ సిబ్బంది తెలిపారు.

ఆ ముగ్గురి నేతల చిత్ర పటాలకు పాలాభిషేకం

ఎటపాక, మే4 ఎన్డీఏ కూటమి ప్రకటించిన ఎన్నికల మ్యానీఫెస్టోలు మహిళలకు అన్ని రకాల లబ్ధితోపాటు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయని, శనివారం ఎటపాకలో మ్యానీఫెస్టోపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ అధినేత చంద్రబాబు, ప్రదాని నరేంద్రమోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకంను నిర్వహించారు. కూటమి మ్యానీఫెస్టో మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో ఈకార్యక్రమను నిర్వహించారు. మరో వైపు ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన కొత్తపల్లి గీత, శిరీషాదేవీలకు ఓటు వేసి, గెలిపించాలని అభ్యర్థించారు. ఇదిలా ఉంటే బొట్లకుంట, వీరాయిగూడెం గ్రామాల్లో టీడీపీ సీనియర్ నాయకులు కిలారి వెంకన్న, నజలాల శ్రీకాంత్ చౌదరి ఇంటింటి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.బొజ్జిగుప్పలో అరకు పార్లమెంటరీ కార్యదర్శి మువ్వా శ్రీనువాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాచినేని శ్రీకాంత్, ఏలూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాలగూడెం, చిడుమూరు గ్రామాల్లో ప్రచారం

చింతూరు, మే 4: చింతూరు మండలం, పాలగూడెం, చిడుమూరు గ్రామాల్లో శనివారం కూటమి నాయకులు ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. అరకు పార్లమెంట్ నియోజవర్గ అభ్యర్థిని కొత్తపల్లి గీత, రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థిని మిరియాల శిరీషాదేవీలకు ఓటు వేసి, గెలిపించాలని అభ్యర్థించారు. ఈరెండు గ్రామాల్లో ఇంటింటి ప్రచారంను నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల కరత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జహంగీర్, కరణం లక్ష్మయ్య, బొక్కిలి రాంబాబు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీలపై దాడులు పెరిగినందుకా వైసీపీకి ఓట్లు వేయాలి'



ధవళేశ్వరం, మే 4: ఈ ఐదేళ్లలో ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగినందుకా.. ముస్లింల అభివృద్ధి పడకేసినందుకా దేనికి వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలంటూ టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రెహమాన్‌ఖాన్ ప్రశ్నించారు. ముస్లింలు అంతా వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలంటూ అసద్ దుద్దీన్ ఓవైసీ చెప్పడాన్ని ఒక ప్రకటనలో ఖండించారు. టీడీపీ ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ముస్లింలలో 50సంవత్సరాలు నిండిన వారికి రూ.4వేలు పెన్షన్ అందించడం, విజయవాడలో హజ్‌హౌస్ నిర్మించడం. దుల్హాన్ పథకంలో రూ.1లక్షలు అందించడం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5లక్షలు వడ్డీలేని రుణం అందించడం ఇమామ్, మోజాన్‌లకు రూ.10వేలు, రూ.5వేలు గౌరవవేతనం, ముస్లిం మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించడం వంటివి ఎన్నో పథకాలను మేనిఫెస్టోలోపెట్టిముస్లిం సమాజ అభివృద్ధికి టీడీపీ కృషిచేస్తుందని ఆయన అన్నారు. అసద్‌దుద్దీన్ ఓవైసీ ముస్లిం సమాజాన్ని ఉపయోగించి బతుకుతున్న వ్యక్తి అని విమర్శించారు. ముస్లిలంతా వైసీపీకి ఓట్లు వేయడం చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాబోయే ఎన్నికల్లో ముస్లింలు అంతా కూటమికిఓట్లు వేయడానికి కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు

వైసీపీ ప్రచారం రథం ఎదుట జనసైనికుల నినాదాలు

దివాన్‌చెరువు, మే 4 : వైసీపీ ఎన్నికల ప్రచార రథానికి జనసైనికులు అడ్డుగా నిలిచిన జనసేన పార్టీకి అనుకూలంగా నినాదాలు చేసిన సంఘటన జి.యర్రంపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. ప్రస్తుత ఎమ్మెల్యే, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా ప్రచార రథంపై గ్రామంలో ప్రచారం చేస్తున్న సమయంలో కొంతమంది స్థానిక జనసేన కార్యకర్తలు ప్రచార రథానికి అడ్డుగా నిలిచిన తమ పార్టీ జెండాలను చేతపట్టి జై జనసేన జైజై జనసేన అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపటి అనంతరం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేస్తూ ముందుకు సాగారు.



ఓటు వేసే విధానం గురించి వివరిస్తున్న కూటమి అభ్యర్థి వాసు



టిఫిన్ సెంటర్ నిర్వాహకురాలికి మేనిఫెస్టో కరపత్రాన్ని అందిస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్



కూల్‌డ్రింక్స్ షాపు నిర్వాహకుడితో మాట్లాడుతున్న శ్రీనివాస్

జగన్‌ది అధికార వ్యామోహమే

● అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి లేదు

● ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, మే 4 :అధికారంలోకి రావడం కోసం సీఎం జగన్‌రెడ్డి ఎంత నీచమైన రాజకీయాలు చేయ డానికైనా సిద్ధమని అతనికి అంతా పదవి వ్యామోహమే త ప్పా ప్రజలకు మేలు చేసిందిలేదని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం 7వ డివిజన్‌లో టీడీపీ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోరుమిల్లి విజయశేఖర్, మహిళా నాయకురాలు సయ్యద్ అఫ్సరీల ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్‌లతో కలిసి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు, చిరువ్యాపారులు, కార్మికు లు, గృహిణులు, విద్యార్థులు, వృద్ధులు ఇలా అందరికీ కలిసి ఉమ్మడి మేనిఫెస్టో, లోకల్ మేనిఫెస్టో కరపత్రాలను ఆయన స్వయంగా అందించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రస్తావిస్తూ ఆయా సమస్యలను కూటమి అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తామని హామీలు ఇస్తూ ప్రచారం చేశారు. అనంత రం ఆదిరెడ్డి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనలో పేదలకు సంక్షేమంలేదని, ప్రాంతాల వారీ అభివృద్ధి చేయలేదని, పరిశ్రమలు స్థాపించి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నా రు. కనీసం గతంలో అతను ఇచ్చిన హామీల ప్రకారం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయారన్నారు. దగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ చదువుకున్న వాళ్లు సైతం వారి చదువుకు తగ్గ ఉద్యోగాలు లేక కార్మికులుగాను, కూలీలుగాను మారి బతికే పరిస్థితి ఉంద ని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఉన్న సహజ సంపదలను జగన్ సర్కార్ విచ్చలవిడిగా దోచుకుందన్నారు. రాష్ట్రాన్ని 25ఏళ్లు వెనక్కి నెట్టేశాడని పేదల బతుకులు తిరోగమనంలో ఉన్నాయన్నారు. సంక్షేమం అని రూ.10ఇచ్చి రూ.100 లాక్కున్నాడని ధ్వజమెత్తారు. దేశంలో ఏ మూల గంజాయి, డ్రగ్స్ పట్టుబడిన దాని మూ లాలు ఆంధ్రప్రదేశ్‌లో కనిపించే విధంగా రాష్ట్రాన్ని దిగజార్చాడని మండిపడ్డారు. విద్యుత్ బిల్లులను ఇష్టానుసారం పెంచేశాడని, నిత్యావసరాలు దారుణంగా పెంచారని, పన్నుల పెంచి ప్రజల నడ్డివిరిచాడని అన్నారు. టీడీపీ హయాంలో అభివృద్ధిలోను, సంక్షేమంలోను ప్రథమ స్థానంలో రాష్ట్రాన్ని ఈ రోజు పేద రాష్ట్రంగా మార్చేసిన ఘనుడు జగన్ అని ప్రజల చేతిలో ఉన్న



ఎన్నికల ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

ఓటు అనే ఆయుధంతో రాష్ట్ర భవిష్యత్తు, మీ బిడ్డల భవిష్యత్తును మీరేమార్చుకోవాలని ఓటర్లకు సూచించారు. సంపద సృష్టించి, ఉద్యోగాలు అవకాశాలు కల్పి ంచి, ప్రజల జీవితాలను బాగుచేసే కూటమిని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తిచేశారు.రాజమహేంద్రవరంలో ఎప్పటి నుంచో వస్తున్న సంప్రదాయాన్ని పక్కనపెట్టి పెద్దలను, మేధావులను, ప్రజాసంఘాలను, వ్యాపారులను పక్కనపెట్టి అనాలోచిత నిర్ణయాలతో నగరాన్ని భ్రష్టు పట్టించిన భరత్ రామ్ లాంటి వాడిని నమ్మితే అదోగతే అన్నారు. అతని చదువు విషయంలోనే ఎన్నికల కమిషన్‌కు సరైన స్పష్టత ఇవ్వని వాడు మాటమీద నిలబడడని అన్నారు. అతనికి ఉన్న ప్రణాళికలు అన్నీ కమిషన్ కొట్టు, నాణ్యతలేని పనులు పట్టు విధానామేనన్నారు. ప్రజలు ఆలోచించి కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపైన, ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సయ్యద్ ఫయాజ్, కె.అప్పారావు, సిహెచ్ శ్రీను, ఎండీ సిలార్, రాజేశ్వరరావు, జి.సోమరాజు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఏడవ డివిజన్‌లో స్థానిక నాయకులు చిర్రా విజయరాజు, అర్థమూడి చిన్ని, కోరుమిల్లి రమేష్, యలమర్తి దుర్గామహేష్, చెవిటి ఎలిమియా, కాపారపు ప్రసాదులతో పాటు 300 మంది టీడీపీలో చేరారు. వాసు వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆర్ట్స్ కళాశాలలో పోస్టల్ ఓటింగ్‌కు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు: ఆర్వో

రాజమహేంద్రవరం సిటీ, మే 4: రాజమహేంద్రవరం ఆర్ట్సకళాశాల బుద్ధ భవన్‌లో ఏర్పాటుచేసిన పోస్టల్ ఓటింగ్ ఫెసిలిటేషన్‌లో ఈనెల 6,7,8 తేదీలలో నగరంలో ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్వో దినేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 6న ఉదయం 8 నుంచి సెక్టార్ అధికారులు, బూత్‌లెవెల్ అధికారులు, డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఎన్నికల విధుల్లో ఉన్న పీవోలు, ఏపీవోలకు అక్కడే ఫెసిలిటేషన్ సెంటర్‌లో నిర్వహిస్తారన్నారు. 7న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జిల్లాస్థాయిలో ఉన్న పోలీస్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు, వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ క్యాంపస్ కవలగొయ్యిలో ఏర్పాటుచేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో 7న ఉదయం 9 నుంచి సాయంత్రం 6గంటల వరకు అత్యవసర శాఖ సిబ్బంది ఓటు హక్కువినియోగించుకోవాలన్నారు. 8న ఉదయం 9నుంచి సాయంత్రం 6గంటల వరకు ఆర్ట్సకళాశాల బుద్ధభవన్‌లో ఎన్నికల విధుల్లో ఉన్న ఓపీవోలు ప్రభుత్వ అధికారులు తమ పోస్టల్ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఫారం 12 సమర్పించి సంబంధిత ఆర్వో చేత బాలట్ జారీ చేసిన వారందరూ పోటీ చేయు అభ్యర్థుల లేదా వారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహించు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కునువినియోగించుకోవాలని కోరారు. అదేరోజున హోమ్ ఓటింగ్ ప్రక్రియ రెండోవిడత నిర్వహించనున్నామని అన్నారు.

అపోహలకు తావులేకుండా ఈవిఎంలు కమిషనింగ్

రాజమహేంద్రవరం సిటీ, మే 4: ఎటువంటి అపోహలకు తావులేకుండా అన్ని పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎమ్‌ల కమిషనింగ్ చేస్తున్నామని ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. స్థాక విటీ డిగ్రీకళాశాలలో జరుగుతున్న రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ ఈవీఎమ్‌ల కమిషనింగ్ కోసం 20 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్ షెడ్యూల్ విడుదల చేసిన ఆర్వో

అనపర్తి, మే 4 : అనపర్తి నియోజకవర్గంలో ఎన్నికల విదులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని దీని కోసం షెడ్యూల్ విడుదల చేసినట్లు అనపర్తి రిటర్నింగ్ అధికారిణి ఎం.మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. 6న ఉదయం 9 నుంచి సాయంత్రం 6గంటల వరకు రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. 7వ తేదీన రాజమహేంద్రవరంలోని పిడింగొయ్యిలోని ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో జిల్లాస్థాయిలో ఉన్న అత్యవసర సేవల అధికారులు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అదేరోజున రాజమహేంద్రవరం గవర్నమెంట్ ఆర్ట్ కళాశాలలో ఏర్పాటుచేసిన సెంటర్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసులు, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. 8వ తేదీన అనపర్తి జీబీఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సెంటర్‌లో ఓపివోలు, సెక్టార్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని సూచించారు

ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోండి

● ఎలక్షన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ సందీప్ పాటిల్



చెక్ పోస్టును పరిశీలిస్తున్న ఎలక్షన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ సందీప్ పాటిల్

గోకవరం, మే4: ప్రతీఒక్కరూ ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలక్షన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ సందీప్ పాటిల్ అన్నారు. గోకవరం మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, స్టేటిక్స్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను, చెక్ పోస్టులను శనివారం ఆయన తనిఖీ చేశారు. అనంరతం స్థానికులతో సందీప్ పాటిల్ మాట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ కె.నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

రాజానగరంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

రాజానగరం, మే 4 : రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల వి. ధులకు కేటాయించిన సిబ్బంది తమ ఓటు హక్కును వివియోగించుకునేందుకు పాలచర్లలోని బీవీసీ ఇంజనీరిగ్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఆర్వో ఎ.చైత్రవర్షిణి శనివారం తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పీవో, ఏపీవో ఈనెల 6న, ఇతర పోలింగ్ సిబ్బందికి 8న రాజానగరం మండలం పాలచర్లలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫెలిసిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది వినియోగించుకోవాలన్నారు.

ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

● రంప రిటర్నింగ్ అధికారి మోటారు సైకిల్ ర్యాలీ



రంపచోడవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్

రంపచోడవరం, మే4: మన్యంలో ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రశాంతకుమార్‌లు పిలుపునిచ్చారు. రంపచోడవరం తహశీల్దారు కార్యాలయం నుంచి మోటారు సైకిళ్ల ర్యాలీని పురవీధులలో ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ఇందుకు అవసరమైన పరిస్థితులను ఎన్నికల సంఘం కల్పించిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో నరేంద్రన్, తహశీల్దార్లు ఎక్కష్ణజ్యోతి, ఎ.వి.రమణ; సిడిపిఓ సంధ్యారాణి, సీఐ వి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ మోహనకుమార్ పాల్గొన్నారు.

అండగా ఉంటాం ... మద్దతివ్వండి

● దైవసేవకుల ఆత్మీయ సమావేశంలో దగ్గుబాటి హితేష్



దైవసేవకుల సమావేశంలో పాల్గొన్న దగ్గుబాటి హితేష్

రాజమహేంద్రవరం అర్బన్, మే 4 : క్రైస్తవులు, దైవ సేవకుల సమస్యలు పరిష్కరిస్తామని, వారికి తాము అండగా నిలుస్తామని, వచ్చే ఎన్నికల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి పురందేశ్వరికి ఓటువేసి గెలిపించాలని తనయుడు హితేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం వై జంక్షన్‌లోని ఒక హోటల్‌లో సుదర్శన్ షాపింగ్‌మాల్ అధినేత లావేటి సుదర్శన్, సమంతుల సుధీర్ ఆధ్వర్యంలో దైవ సేవకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హితేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రాబోతున్నదని, రాజమహేంద్రవరం నుంచి కేంద్రంలో ప్రాతినిధ్యం వహించేలా పురందేశ్వరికి మద్దతు ఇవ్వాలని అన్నారు. గాలి సుబ్బరాజు, పారిశ్రామికవేత్త కేవీ ప్రసాద్, మదన్‌మోహన్, పలువురు దైవ సేవకులు, దైవజనులు పాల్గొన్నారు.

పేదల జీవితాలతో జగన్ చెలగాటం

● రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి



కోటికేశవరంలో చైతన్య రథంపై ప్రజలకు అభివాదం చేస్తున్న బత్తుల బలరామకృష్ణ, పురందేశ్వరి

కోరుకొండ, మే4: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించి పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ఎన్నికలప్రచారంలో భాగంగా రాజానగరం నియోజకవర్గం కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర, నందమూరి రామకృష్ణ, బీజేపీ ఇన్‌చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం కోరుకొండ మండలం గాడాల, నిడిగట్ల, మధురపూడి, బూరుగుపూడి, గుమ్ములూర్రు బుచ్చింపేట, దోసకాయలపల్లి, నందరాడ, కోరుకొండ, కాపవరం, జంబుపట్నం, పశ్చిమగోనగూడెం, నర్సాపురం, గాదరాడ, కణుపూరు, రాజవరం, కోటికేశవరం, బొల్లేద్దుపాలెం, రాఘవాపురం, గరగలంపాలెం, శ్రీరంగపట్నం, మునగాల, కోటి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపూడి, గాడాల, దోసకాయలపల్లి, గాదరాడ, కోటికేశరంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దశలవారీ మద్యపానం నిషేధం ఎక్కడ చేశారని జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి పార్లమెంట్ అభ్యర్థి అయిన తనకు కమలం గుర్తుపైన, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాజుగ్లాసు గుర్తుపైన ఓటువేసి ప్రజలు ఆశీర్వదించాలని పురందేశ్వరి ప్రజలను కోరారు. బ్యాలెట్ పేపర్లో 4వనెంబరులో తనకు, 5వ నెంబరులో బలరామకృష్ణకు ఓటు వేయాలన్నారు.

మీ బిడ్డలకు బంగారు భవిష్యత్ తెస్తాం: బత్తుల బలరామకృష్ణ

రాజానగరం నియోజకవర్గంలోని ప్రజలందరికీ బంగారు భవిష్యత్‌ను అందజేసే బాధ్యత తమదని జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మీదని బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లు లేని ప్రశాంతమైన రాజానగరం ఏర్పాటు చేస్తామన్నారు. కోరుకొండ మండలంలోని శనివారం 20 గ్రామాల్లో రోడ్‌షోలో బలరామకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర, నందమూరి బాలకృష్ణ, బీజేపీ ఇన్‌చార్జ్ నీరుకొండ వీరన్నచౌదరి, ఏపీఆర్ చౌదరి, తనకాల నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే నాగ కేశవరావు ఆత్మీయ సమావేశంలో మాట్లాడి కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.

● ఉండేశ్వరపురంలో బత్తుల వెంకటలక్ష్మి ప్రచారం

ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి సీతానగరం మండలం ఉండేశ్వరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బత్తుల వందనాంబిక, తోట ప్రత్యూషదేవి, తోట పవన్‌కుమార్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ఉండేశ్వరపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బత్తుల వెంకటలక్ష్మి



కోటికేశవరంలో ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బత్తుల బలరామకృష్ణ



దోసకాయలపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చిట్టూరి రవీంద్ర, బత్తుల బలరామకృష్ణ, బీవీఆర్ చౌదరి

బత్తులకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ ప్రచారం

రాజానగరం, మే 4 : రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గెలుపు కోరుతూ టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బొడ్డు పిలుపు బత్తుల గెలుపు అనే నినాదంతో ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం మండలంలోని గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా మండల ఎస్సీసెల్ సెక్రటరీ కొమ్ము సత్తిబాబు మాట్లాడుతూ ఎస్సీలకు ఉన్న 27 సంక్షేమ పథకాలను సీఎం జగన్ తీసేశారని, మళ్లీ వాటిని తిరిగి పొందాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడిని సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం సూర్యారావుపేట, తూర్పుగోనగూడెం, పరిజెల్లిపేట, దివాన్‌చెరువు, శ్రీరా ంపురం, యర్రంపాలెం గ్రామాల్లో పర్యటించి బత్తులగెలుపుకోసం పనిచేస్తున్నామన్నారు.

నేడు దోసాలమ్మ వెదుళ్లమ్మ తీర్థం

కడియం, మే 4: కడయం-వీరవరం రోడ్డులో కడియపులంక పచ్చని పొలాల మధ్య వెలసి కోరిన కోర్కెలు తీర్చి భక్తుల పాలిట కల్పవల్లిగా పూజలు అందుకుంటున్న దోసాలమ్మ-వెదుళ్లమ్మ అమ్మవార్ల జాతర, తీర్థ మహోత్సవానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. శనివారం రాత్రి జాతర మహోత్సవం, ఈనెల 5వ తేదీన తీర్థమహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయకమిటీ పల్ల సత్యనారాయణ, జగతా సత్యనారా యణ, కుప్పాల పెదకాపు, పెనుమాక అయిలు, గట్టి నాగేశ్వరరావులు తెలిపారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

రాజమహేంద్రవరం సిటీ

నేడు తునిలో పవన్‌కల్యాణ సభ



తునిరూరల్, మే4: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదివారం తునికి రానున్నారు. తుని నియోజకవర్గ కూటమి టీడీపీ అభ్యర్థిని యనమల దివ్య ఎంపీ జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయశ్రీనివాస్ తరపున ప్రచారంలో పాల్గొననున్నారు. చామవరం రోడ్డులో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ ప్రాంతానికి హెలికాప్టర్‌లో పవన్ మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకోనున్నారు. చామవరం నుంచి ఎస్.అన్నవరం మీదుగా తుని పట్టణానికి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీతో చేరుకుంటారు. తునిలో కొత్తపేట, గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి, ఆంజనేయస్వామిగుడి, రైల్వేస్టేషన్ రూటు మీదుగా గొల్ల అప్పారావు సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో పవన్‌కల్యాణ్ ప్రసంగిస్తారు. దీంతో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ మధువీరేష్, ఆ పార్టీ నాయకులు గణేష్, బోనం చినబాబు తదితరులు హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు.



భూమి మీదా..జగన్‌దా : మీ పాస్‌బుక్‌పై జగన్ బొమ్మా..

బాబుకు వర్మ విజయతిలకం..

కాకినాడ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

జనచంద్రం..

కాకినాడలో నీరాజనం



ప్రజాగళం సభలో చంద్రబాబు పక్కన నిలబడి మాట్లాడుతున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండబాబు, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

- ద్వారంపూడి జగన్‌రెడ్డి బినామీ
- కాకినాడను అక్రమాలకు కేంద్రంగా మార్చారు..
- మరొక పులివెందుల్లా చేయాలని చూస్తున్నారు..
- పవన్ కాలిగోటికి ద్వారంపూడి సరిపోడు..
- అలాంటి వాడిని చిత్తుగా ఓడించాలి
- బహిరంగ సభలో చంద్రబాబు పిలుపు

కలెక్టరేట్ (కాకినాడ), మే 4 : కాకినాడ సాగరతీరం జనచంద్రమైంది.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును చూసేందుకు వచ్చిన జనంతో నగరం పసుపుమయంగా మారింది. కాకినాడ జగన్నాథపురం అన్నమ్మ ఘాటీ సెంటర్ నుంచి నరసింహరోడ్, ఎన్టీఆర్ బ్రిడ్జి, సినిమారోడ్ మీదుగా సంతచెరువు సెంటర్ ప్రజాగళం బహిరంగ సభ ప్రదేశం వరకు రోడ్‌షో ఉత్సాహంగా కొనసాగింది. రోడ్‌షోలో ఎక్కడికక్కడ జనాలు బారులు తీసి పసుపు జెండాలతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. తప్పెటగుళ్లు, కోలాటాలు, తీన్‌మార్ డాన్స్‌లతో హోరెత్తించారు.అనంతరం కాకినాడ సంతచెరువు సెంటర్‌లో శనివారం జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి జగన్‌రెడ్డి బినామీ అని చంద్రబాబునాయుడు అన్నారు. ద్వారంపూడి దొంగ అయితే జగన్‌రెడ్డి గజ దొంగ అని ధ్వజమెత్తారు.వీరిద్దరూ కాకినాడ నగరాన్ని గంజాయి కేంద్రంగా, డ్రగ్స్ కేపిటల్‌గా, దొంగ బియ్యం రవాణా చేసే కేంద్రంగా తయారచేశారని విమర్శించారు. అలాంటి ద్వారంపూడిని ఎన్నికల్లో జనం చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. భూమి రికార్డులుంటేనే మార్చేసి భూములు కబ్జా చేసి ఇక్కడ ఎమ్మెల్యే ఇక ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమల్లో ఉంటే కబ్జాలకు అడ్డే ఉండదని విమర్శించారు. ఎస్ఈజడ్‌లో 8700 ఎకరాలు కూడా చేతులు మారాయన్నారు. పరిశ్రమలు వస్తాయని ఎస్ఈజడ్ ద్వారా భూములు సేకరిస్తే వాటిని తరిమేసి ఎస్ఈజడ్‌ను సైతం లాగేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో వందకోట్ల రూపాయిల విలువైన భూదాన యజ్ఞం బోర్డు భూములను కాజేసేందుకు ద్వారంపూడి యత్నించారని ఆరోపించారు. జిల్లాలో పెద్దాపురం, జగ్గంపేట, అనపర్తి నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయిల విలువైన గ్రానైట్ కొండలను తవ్వి అక్రమార్జన చేశారని విమర్శించారు. ఆఖరికి కాకినాడలో సీబీసీఎన్‌సీ ఆస్తులను సైతం కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 26 వేల మంది ఖాతాదారులకు కుచ్చుటోపీ పెట్టిన జయలక్ష్మీ కోఆపరేటీవ్ బ్యాంకు అక్రమాలకు అండగా నిలిచి ద్వారంపూడి లబ్ధిపొందారని ఆరోపించారు. ప్రశాంత నగరంగా పేరొందిన కాకినాడను మరొక పులివెందుల్లా తయారు చేసేందుకు వీరు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైసీపీ రౌడీలకు ఓటువేయకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దొంగగా పేరుగాంచిన ద్వారంపూడికి పవన్‌కల్యాణ్‌కు సవాల్‌చేసే స్థాయి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పవన్‌కల్యాణ్ కాలిగోటికి ద్వారంపూడి సరిపోడని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైతే కాకినాడ నగరంలో టెక్నాలజీ టవర్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌లు కాకినాడలోనే ఉండి అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఉద్యోగాలు చేసే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. మత్స్యకారుల పాలిట పెనుశాపంగా తయారైన 217 జీవోను రద్దు చేసి.. మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో అన్ని స్థానాల్లో గెలుస్తామని, పిఠాపురంలో వర్మ బాగా పనిచేస్తున్నారని చంద్రబాబు కితాబిచ్చారు. కాకినాడ పార్లమెంట్ ఈవీఎంలో నెంబరు 9పై ఉన్న గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ అసెంబ్లీకి ఈవీఎంలో 4వ అంకెపై ఉన్న సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ నాయకుడు వనమాడి కొండబాబును గెలిపించాలని కోరారు.టీడీపీ నాయకుడు పిఠాపురం వర్మ చంద్రబాబుకు గంధంతో కూడిన మాలను మెడలో వేశారు. కుంకుమ బొట్టుగా పెట్టి విజయం తమదేనని ప్రకటించారు.

అడుగడుగునా నీరాజనం

కాకినాడ రూరల్, మే 4: కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడకుదురులోని హెలిపాడ్ వద్ద దిగి రోడ్డు మార్గాన రూరల్ మండలం తూరంగికి సాయంత్రం 6.10 గంటలకు టీడీపీ అధినేత చంద్రబాబు చేరుకున్నారు. ఆయనకు కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీ ఘనస్వాగతం పలికారు. హెలిపాడ్ వద్దకు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, కోకోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, పీవై దాస్, చిక్కాల రామచంద్రరావు చేరుకోగా అక్కడే కాసేపు చంద్రబాబు వారందరితో మాట్లాడారు. అనంతరం పి.గన్నవరానికి చెందిన కొంతమంది వైసీపీ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు ద్వారా చంద్రబాబు సమక్షంలో టీడీపీ చేరారు. తదుపరి ప్రచార వాహనంలో తూరంగికి చేరుకోగా భారీ గజమాలతో స్వాగతం పలికి సైకిల్ ర్యాలీతో చంద్రబాబును ఆహ్వానించారు. కాకినాడ సిటీ అభ్యర్థి వనమాడి కొండబాబు రెండు రోజులుగా చంద్రబాబు పర్యటనే విజయవంతంపై పార్టీశ్రేణులను సమాయత్తం చేశారు.నగరంలోని పలు ప్రాంతాల నుంచి చంద్రబాబు రోడ్‌షో చూసేందుకు తరలివచ్చారు. సినిమా రోడ్ తిలక్‌స్ట్రీట్ సెంటర్ వద్ద చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ క్రేన్ సాయంతో గజమాల వేశారు. పది వేల మంది జనాలు తరలి రావడంతో చంద్రబాబు రోడ్‌షో విజయవంతంగా సాగింది.



అభిమాన సాగరం : విక్టరీ సింబల్ చూపుతున్న మహిళ.. ఆనందంగా చూస్తున్న మహిళలు.. పువ్వులతో అభిమాని..

మీ పథకాలు సూపర్ : పథకాల పోస్టర్లతో మహిళలు



నువ్వు రావాలయ్యా : కాకినాడ చంద్రబాబు రోడ్ షోలో అభిమానం



వేమగిరి సమీపంలో ఎన్‌హెచ్ పక్కన ప్రధాని సభ కోసం చేస్తున్న ఏర్పాట్లు

రేపు ప్రధాని మోదీ రాక

- రాజమహేంద్రవరం శివారు వేమగిరిలో విజయశంఖారావం
- ఎన్నికల సభకు హాజరుకానున్న చంద్రబాబు, పవన్, పురందేశ్వరి
- హైవే వద్ద టీడీపీ మహానాడు జరిగిన ప్రాంతంలోనే ఏర్పాట్లు
- గోదావరి జిల్లాల నుంచి 2 లక్షల మంది వస్తారని అంచనా
- ఎస్‌పీజీ సూచనల ప్రకారం భద్రతా ఏర్పాట్లు.. ట్రాఫిక్ మళ్లింపు

రాజమహేంద్రవరం, మే 4 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం రాజమహేంద్రవరం రానున్నారు. కూటమి భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కూడా రానున్నారు. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి హాజరవుతారు. విజయ శంఖారావం పేరుతో నిర్వహించే ఈ సభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అడిషనల్ డీజీ అతుల్‌సింగ్ ఆధ్వర్యంలో పోలీసు భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎస్‌పీజీ అధికారుల సూచనల మేరకు సభ వద్ద భద్రతాపరమైన చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయానికి మొత్తం సభ ప్రాంగమంతా ఎస్‌పీజీకి అప్పగించాలనే ఆదేశాలు ఉండడంతో చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్, తూర్పుగోదావరి ఎస్పీ జగదీశ్ భద్రతా ఏర్పాట్లను చూస్తున్నారు. నలుగురు అడిషనల్ ఎస్పీలు, 8 మంది డీఎస్పీలతోసహా మొత్తం 2,347 మంది పోలీస్ సిబ్బందిని ప్రధాని బందోబస్తుకు వినియోగిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర బలగాలు కూడా మోహరించాయి. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ట్రాఫిక్ మళ్లింపును గమనించుకుంటూ వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ జగదీశ్ సూచించారు. 6వ తేదీన ఉదయం 6గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి వస్తాయన్నారు. అలాగే ప్రధాని మోదీ కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని కొత్తగా ఏర్పాటుచేస్తున్నారు. హెలిపాడ్‌లో నేతలు కాన్వాయ్‌లో జాతీయ రహదారి మీదుగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమానికి వెళ్లే రోడ్డుకు చేరుకుంటారు. ఈ మార్గంలో ఇబ్బందిలేకుండా ఇప్పటికే జాతీయ రహదారిపై డివైడర్‌ని తొలగించారు. సభా స్థలికి చేరుకోవడానికి ఓ ప్రైవేటు వ్యక్తి పొలంలో రహదారిని ఏర్పాటుచేస్తున్నారు. ఈ మార్గంలో కాన్వాయ్ సభా ప్రాంగణానికి చేరుకుంటుంది. ఇక హోరుగాలి, వాన వచ్చినా కూడా చెక్కుచెదరని విధంగా సభా ప్రాంగణం ఏర్పాటుచేశారు. వేదిక ముందు 50 వేల మంది, ప్రాంగణంలో మరో 50 వేల ముందు కూర్చోవడానికి కుర్చీలు వేశారు. మొత్తం రెండు లక్షల మంది హాజరవుతారని అంచనా. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఇక్కడ ఎంపీ బరిలో ఉండగా, నర్సాపురం లోక్‌సభలో కూటమి తరఫున బీజేపీ అభ్యర్థి భూపతిరాజు వర్మ పోటీ చేస్తున్నారు. అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. వీరితోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రధాని మోదీ ఇక్కడకు వస్తున్నారు. గోదావరి జిల్లాల పరిధిలో సభ కోసం జనం తరలి రానున్నారు. గత ఏడాది వేమగిరిలో టీడీపీ మహానాడు నిర్వహించిన బహిరంగ సభ ప్రాంతంలోనే ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ప్రధాని పాల్గొనే సభ వేదికపై మొత్తం 44 మంది ఆశీనులయ్యేటట్టు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుతోపాటు, కాకినాడ, అమలాపురం, నర్సాపురం, ఏలూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థులతోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలకు కూడా అవకాశం ఉందని బీజేపీ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి కాశీ విశ్వనాథ్‌రాజు తెలిపారు.

ప్రధానమంత్రి రాక ఇలా..

ప్రధాని మోదీ చత్తీస్‌గఢ్ నుంచి ప్రత్యేక విమానంలో సోమవారం మధ్యాహ్నం 2.55 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సభాస్థలికి చేరుకుంటారు. 3.30 గంటలకు సభావేదిక మీదకు వస్తారు. 4.30 గంటలకు ఆయన ప్రసంగం ముగిస్తారు. ఆయన కోసం ప్రత్యేకంగా గ్రీన్‌రూమ్‌తోపాటు పలు సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని పయనించే హెలికాప్టర్ శనివారం సాయంకాలం ట్రయల్ రన్ వేసింది.

24 గంటలు అందుబాటులో ఉంటా..

కూటమి కొవ్వూరు టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు

ఇంటర్వ్యూ



రాజమహేంద్రవరానికి దీటుగా కొవ్వూరును అభివృద్ధి చేయాలనేదే నా ఆకాంక్ష.. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి చేయడానికి అటు టూరిజంగా.. ఇటు పారిశ్రామికంగా ఎంతో అవకాశం ఉంది.. ఇప్పటికే నాకో ప్రణాళిక ఉంది.. రైళ్ల హాల్ట్ నిలుపుదల సమస్యను ఇప్పటికే పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లా.. గోదావరిపై మూడో వంతెన నిర్మాణానికి పాటుపడతా... గెలిచిన వెంటనే నా ప్రయత్నాలు రెట్టింపు చేస్తా.. నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరిస్తా.. నేను లా చదువుకున్నా.. నాకో అవకాశం ఇస్తే.. మీకు సేవ చేసుకుంటూ 24 గంటలూ అందుబాటులో ఉంటా అంటున్న కూటమి కొవ్వూరు టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుతో ఆంధ్రజ్యోతి ప్రతినిధి చిట్‌చాట్.. - వివరాలు 4వ పేజీలో



భవిష్యత్‌కు.. వెలుగునిచ్చేది ఓటు

రాజమహేంద్రవరం సిటీ,మే 4: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ కోఆర్డినేటర్ ఎస్.సుభాషిణి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు సూచించారు. జిల్లా సమగ్ర శిక్ష, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి రాజమహేంద్రవరం కోటగుమ్మం వద్ద గల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి పుష్కరాలరేవు వరకు క్యాండిల్ ర్యాలీ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైందన్నారు.

6,20,695 ఓటరు స్లిప్‌లు పంపిణీ

రాజమహేంద్రవరం సిటీ, మే 4: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికి ఓటరు స్లిప్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని.. ఇప్పటి వరకు జిల్లాలో 6 లక్షల 21 వేల ఓటరు స్లిప్‌లు అందించినట్టు జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ కే మాధవీలత తెలిపారు.ఈ స్లిప్‌లు 1577 మంది బీఎల్‌వోలు పంపిణీ చేస్తున్నార న్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం ఓటర్లు 16,23,149 మంది ఉండగా అందులో 15,96,946 మంది ఓటర్ల స్లిప్‌లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుంచి జిల్లాకు వచ్చాయన్నారు. వాటిలో ఈ నెల 3వ తేదీ నాటికి 6,20,694 మందికి ఇంటింటి తిరిగి స్లిప్‌లు పంపిణీ చేశారని తెలిపారు.

టెన్త్ ఫెయిల్ కావడంతో తిడుతున్నారని.. బాలిక ఆత్మహత్య 4

రేపటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం

కూటమి గెలుపులో బీసీలు కీలకం

వైసీపీ పాలనలోనే దళితులపై దాడులు



మేము మీ వెంటే : నల్లమిల్లికి రామకృష్ణారెడ్డి మద్దతుగా ఐక్యత చాటుతున్న దళిత సంఘాల నాయకులు చిత్రంలో కేఎస్.జవహర్, అయ్యాజీ వేమా, మోకా ఆనంద సాగర్

- దాడులపై చర్చకు సిద్ధమా
- నేను రాజ్యాంగబద్ధంగా పనిచేస్తా
- నాపై ఎమ్మెల్యే అసత్య ప్రచారం
- కూటమి అనపర్తి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి

అనపర్తి, మే 4 : ఐదేళ్ల వైసీపీ పాలనలో దళిత క్రిస్టియన్ మైనార్టీలపై ఇష్టానుసారం దాడులకు పాల్పడ్డారని.. దీనిపై వైసీపీ నాయకులు చర్చకు సిద్ధమా అని కూటమి అనపర్తి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సవాల్ చేశారు. అనపర్తిలోని ఎస్ఎస్ఆర్ కల్యాణ మండపంలో శనివారం నియోజకవర్గ ఎస్సీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనపర్తిలో తాను బీజేపీ తరపున పోటీలో ఉండడంతో వైసీపీ అభ్యర్థి డాక్టర్ సూర్యనారాయణరెడ్డి తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాను లౌకికవాదినని అంబేడ్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేస్తానన్నారు. నా హయాంలో అభివృద్ధి జరిగితే వైసీపీ హయాంలో అభివృద్ధి పేరుతో ఆర్చ్‌లు వెలిశాయన్నారు. నియోజకవర్గంలో దళితుల పట్ల వైసీపీ నాయకులు ప్రవర్తించిన తీరుకు తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి కేఎస్.జవహర్ మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి లాంటి రాజకీయ చతురుడు అనపర్తి నియోజకవర్గంలో ఉండడం ఇక్కడ ప్రజల అదృష్టమన్నారు. మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో కనీవిని ఎరుగని రీతిలో దళిత, క్రిస్టియన్లపై దాడులు పెరిగిపోయాయన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే దళిత, క్రిస్టియన్, మైనారిటీలే నష్టపోతారన్నారు. టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటేనే భవిష్యత్ ఉంటుంద న్నారు.సమావేశంలో మాల, మాదిగలు ఐక్యత చాటడం కన్నుల పండువగా ఉందంటూ పలువురు దళిత నేతలు వ్యాఖ్యానించారు.



కమలం గుర్తుపెట్టుకోండమ్మా : నల్లమిల్లి భార్య మహాలక్ష్మి, కుమారుడు మనోజ్‌రెడ్డి, కుమార్తె సనాతని ఎన్నికల ప్రచారం

రెండు ఓట్లు కమలానికే వేయండి..

ప్రచారంలో నల్లమిల్లి కుటుంబం

అనపర్తి నియోజకవర్గ ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం కోరుతూ శనివారం అన పర్తి మండలం పొలమూరులో ఆయన సతీమణి మహాలక్ష్మి, కుతుకులూరులో కుమార్తె డాక్టర్ సనాతని, బిక్కవోలు మండలం ఇల్లపల్లిలో తనయుడు మనోజ్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ప్రజల వద్దకు వెళ్లి ఎంపీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న పురందేశ్వరిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లమిల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థి స్తున్నారు. రెండు ఓట్లు కమలం గుర్తుపై వేయాలని కర పత్రాలు పంచుతూ వారు ప్రచారం నిర్వహించారు.

ఇంటర్వ్యూ

రాజమహేంద్రవరానికి ధీటుగా

కొవ్వూరును అభివృద్ధి చేస్తా



- పట్టణంలో తాగునీరు, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి కృషి
- అన్ని రైళ్లకు హాల్ట్‌లు కల్పిస్తాం.
- డంపింగ్ యార్డు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

ఆంధ్రజ్యోతితో

కూటమి కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు

ప్రశ్న: ప్రస్తుత ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోంది ?

జ: ఎన్నికల ప్రచారం చాలా బాగా సాగుతోంది. ఎక్కడకు వెళ్లినా ప్రజలు కూటమి అభ్యర్థులకు బ్రహ్మారథం పడుతున్నారు. ఇంటింటికీ వెళ్లినప్పుడు విశేష స్పందన లభిస్తుంది. అన్నివర్గాల ప్రజలు చూపిస్తున్న ఆదరణతో మరింత ఉత్సాహంతో ప్రచారంలో ముందుకు సాగుతున్నాం.

ప్రశ్న: ఏ వర్గాల ప్రజలు ఎలా స్పందిస్తున్నారు ?

జ: ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, మధ్యతరగతి ప్రజలు, నిరుద్యోగులు వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారు. పింఛన్లు తీసేస్తాం, ఇళ్ల స్థలం లాగేసుకుంటామని అధికార పార్టీకి చెందిన వారు బెదిరిస్తున్నారు. అందుచేతనే ఏవర్గం వారు కూడా బయట పడడం లేదు.

ప్రశ్న: మీకున్న గెలుపు అవకాశాలు ఏంటి ? ఎందుకంత ధీమా ?

జ: అన్నివర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారు. టీడీపికి బలమైన ఓటు బ్యాంకు ఉంది. జనసేన, బీజేపీ పొత్తుతో ఆ బలం మరింత పెరిగింది. కొవ్వూరు నియోజకవర్గంలో ఐదేళ్లలో హోం మంత్రి తానేటి వనిత ఏ వర్గానికి ఏం చేయలేదు. వన్‌సైడ్‌గా నెగ్గుతామని ధీమా ఉంది.

ప్రశ్న: ఇక్కడ మెజారిటీ వర్గాల కోసం మీరేం చేయబోతున్నారు ?

జ: కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే టిడ్కో ఇళ్లు అందిస్తాం. కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో అన్ని రైళ్లకు హాల్ట్‌లు కల్పిస్తాం.

ప్రశ్న: గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయం ఏంటి ?

జ: వైసీపీ ప్రభుత్వంలో గోదావరిని కొల్లగొట్టి ఇసుక దోచుకున్నారు. వంతెనలకు 500 మీటర్ల లోపు తవ్వకాలు చేపట్టరాదనే నిబంధనలను తుంగలో తొక్కారు. అనధికార డ్రెడ్జింగ్ చేయడంతో వంతెనల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. కొవ్వూరు గామన్‌బ్రిడ్జి నిర్మించిన పదేళ్లకే క్రుంగిపోయింది.

ప్రశ్న: గెలిచాక ఏ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తారు ?

జ: పట్టణంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలు అధికంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు బాగాలేవు. అధికారంలోకి వచ్చాక వాటి పరిష్కారానికి ప్రాధాన్యమిస్తాం. ఎత్తిపోతల పథకాలకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయించి ఆధునీకరిస్తాం. గోదావరి నదికి పుష్కరాలు వస్తున్నాయి. గోదావరి బండ్ సుందరీకరణ పార్క్‌లు, డివైడర్ల నిర్వహణపై దృష్టి సారిస్తాం.

ప్రశ్న: కూటమి పార్టీల సహకారం ఎలా ఉంది ?

జ: టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఒకే కుటుంబ సభ్యుల్లా పనిచేస్తున్నారు. జెండాలు వేరయినా అజెండా ఒక్కటే.

ప్రశ్న: ప్రచారంలో మీ కుటుంబ సభ్యుల సహకారం ఎలా ఉంది ?

జ: ఎన్నికల ప్రచారంలో నా కుటుంబం నా వెన్నంటే ఉంది. నా భార్య, కుమారుడు ప్రచారం చేస్తున్నారు. నేను కొన్ని సందర్భాల్లో ప్రచార వాహనంలో తిరుగుతున్నా, వాళ్లు పూర్తిగా కాలినడకన ప్రచారం చేస్తున్నారు.

ప్రశ్న: నియోజకవర్గంలో ఏఏ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి?

జ: కొవ్వూరు ప్రభుత్వాసుపత్రి రిఫరల్ కేంద్రంగా మారింది. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేవిధంగా చూస్తాం. రోడ్డు కం రైలు బ్రిడ్జికి తరచూ మరమ్మతులకు గురవుతోంది. దానికి శాశ్వత పరిష్కారం చూపించాలి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సహకారంతో గోదావరి నదిపై 3వ రోడ్డు వంతెన నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపి, నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తాం. కొవ్వూరు పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న డంపింగ్ యార్డు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -కొవ్వూరు

'మానవత' ఆర్థిక సాయం

నల్లజర్ల, మే 4: నల్లజర్ల మండలం నబీపేటలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయిన మానికల సోమరాజు కుటుంబానికి మానవత సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. సంస్థ మండలాధ్యక్షుడు ఐడీవీ అప్పారావు, మాజీ అధ్యక్షులు గుళ్లపూడి వెంకటరత్నం, పల్లి వెంక అప్పారావు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి కొంత నగదు, బియ్యం అందించారు. అలాగే దూబచర్లలో కూలింగ్ వాటర్‌తో చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు మానవత సంస్థ తెలిపింది.

నేడు రాజమహేంద్రవరంలో శెట్టిబలిజ గౌడ ఆత్మీయ సమావేశం

రాజమహేంద్రవరం సిటీ, మే 4: రాజమహేంద్రవరం జేకే గార్డెన్స్ సమీపంలోని ఖాళీ స్థలంలో ఆదివారం సాయంత్రం 4గంటలకు శెట్టిబలిజ గౌడ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, శెట్టిబలిజ గౌడ శ్రీసయన, యాత సంఘం నేత రెడ్డి మణేశ్వరరావు తెలిపారు. శనివారం రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థులు, సంఘీయులు హాజరవుతారన్నారు.

కూటమి గెలుపులో బీసీలు కీలకం

- మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోనరావు
- కొవ్వూరులో జయహో బీసీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అంగర రామ్మోహనరావు

కొవ్వూరు, మే 4: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి గెలుపులో బీసీలు కీలక పాత్ర పోషిస్తారని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంగర రామ్మోనరావు అన్నారు. టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జయహో బీసీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కూటమి అధికారంలోకి వస్తే బీసీలకు స్వర్ణయుగమన్నారు. 1983 నుంచి బీసీలు టీడీపీకి అండగా నిలిచారన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వస్తే బీసీలకు 1947లో ఎన్టీఆర్ తెలుగుదేవం పార్టీని స్థాపించిన తరువాత వచ్చిందన్నారు. ఆయన స్థానిక సంస్థల్లో 20శాతం రిజర్వేషన్ కల్పిస్తే చంద్రబాబు 33శాతానికి పెంచారన్నారు. జగన్మోహనరెడ్డి దానిని 24శాతానికి తగ్గించాడన్నారు. దీంతో బీసీలు 17 వేల ఉద్యోగాలు కోల్పోయారన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ కూటమి అధికారంతోకి వస్తే బీసీలకు 34శాతం రిజర్వేషన్, బీసీ డిక్లరేషన్‌లో ప్రత్యేక రక్షణ చట్టం, రానున్న ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి రూ.1.50 లక్షల కోట్లు, ఆదరణ పథకానికి ఏటా రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛను మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి ఆరుగురు రెడ్లకు అప్పగించి దుర్మార్గపు పాలన కొనసాగించారన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమకేసులు పెట్టి దాడులు చేయించారన్నారు. రూ.100 బటన్ నొక్కుతూ రూ.1000 దోచుకున్నారన్నారు. మే 13న జరుగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అర్జిల్లి రామకృష్ణ అధ్యక్షతన రామ్మోహనరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణాధ్యక్షుడు కాగిత రఘు, బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్రాధ్యక్షుడు రొంగళ గోపి శ్రీనివాస్, పిక్కినాగేంద్ర, రేకమండ రమేష్, కె.బాలకృష్ణ, తుంపల్లి ఆదినారాయణ, కె.సతీష్, రాజాన శ్రీనివాస్, రంభ హరిబాబు, పాకా జయరాం, మాదిరెడ్డి సతీష్, బర్ల శ్రీనివాస్, బొబ్బిలి పేర్రాజు పాల్గొన్నారు.

టాక్సీ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్



నిడదవోలులోని ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న దుర్గేష్

నిడదవోలు, మే 4: నేడు సమాజంలో టాక్సీల ద్వారా సేవలు అందిస్తూ అందరికి సహాయకారికిగా ఉంటున్న డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలులోని జై భారత్ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు తమ సమస్యలను దుర్గేష్‌కు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని, ఎమ్మెల్యే అయిన వెంటనే సంఘ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ప్రసాద్, కారింకి నాగేశ్వరరావు, పాషా, శ్రీధర్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలోని కె.సావరంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో కందుల దుర్గేష్ కుమార్తె ఈలి శ్రీరంగప్రియ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గేష్‌కు గాజు గ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కొవ్వూరు: కొవ్వూరు మండలం చిడిపి, కాపవరం, మద్దూరు గ్రామాల్లో టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జూలై నెలలో ఫించనుదారులకు రూ.7 వేలు అందిస్తామన్నారు. అలాగే కూటమి మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు, మంకెన వీర్రాజు, మంకెన రామారావు, కవల శ్రీనుబాబు, గణేష్, ఇనుగంటి సతీష్ పాల్గొన్నారు.

చాగల్లు: చాగల్లులో తెలుగు మహిళలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించి మహిళలకు బొట్టు పెట్టి ఓటు వేయాలని కోరారు. బాబు షూరిటీ బవిష్యత్ గ్యారంటీ కరపత్రాలను పంచారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమం, రక్షణ కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాజీ సర్పంచ్ ఆళ్ల ఇందిర రాణి అన్నారు. బ్రాహ్మణగూడెంలో నియోజకవర్గం కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు సతీమణి సుజాత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మహిళ నాయకులు మృదుల, జుజ్జవరపు పద్మ, కోడూరి సత్యవాణి, కేతా స్వర్ణలత, వేండ్ర విజయలక్ష్మి, కొండమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అభివృద్ధి పనులు

- నిడదవోలులోని 11వ వార్డులో ప్రభుత్వ కుళాయి ఏర్పాటు
- స్థానికులకు నీరందించిన వైసీపీ కౌన్సిలర్ శారదాదేవి



ట్యాప్ ఏర్పాటు చేసి నీటిని అందిస్తున్న కౌన్సిలర్ శారదాదేవి, వైసీపీ నాయకులు

నిడదవోలు, మే 4: ఎన్నికలు వస్తే చిన్నస్థాయి నుంచి పెద్దస్థాయి నాయకుల వరకు సమస్యలు అందరికీ గుర్తు వస్తాయి. లేకపోతే సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అటువైపు కన్నెత్తి అయినా చూడరు. ఇది వైసీపీ నాయకులు తీరు తెన్నులు. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నిడదవోలులోని 11వ వార్డు అజీవ్ వీధిలో నీటి సమస్యను పట్టించుకోలేదు. ఇప్పుడు ఓటర్లకు గెలం వేసే పనిలో భాగంగా ఆ వార్డు కౌన్సిలర్ చిలకల శారదాదేవి ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ సహకారంతో మున్సిపల్ కుళాయి ఏర్పాటు చేసి మంచినీటిని అందించారు. ఇప్పటివరకు ఏర్పాటు కాని కుళాయి ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా ఏర్పాటు చేసి ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు సహకారంతో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆదేశాలతో వాటర్ ట్యాప్‌ను ఏర్పాటు చేశానని చెప్పడం ఎన్నికల కోడ్ ఉల్లంఘనలోకి రాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి పనులపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని, ఇటువంటి అభివృద్ధి పనులు చేయడం ఓటర్లను ప్రలోభపెట్టడమేనని ఆయన పేర్కొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగానికి ఫెసిలిటేషన్ సెంటర్లు

6,7,8 తేదీల్లో నిర్వహణ..కొవ్వూరు రిటర్నింగ్ అధికారి శ్రీవాస్తవ

కొవ్వూరు, మే 4: ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకోవడానికి ఈ నెల 6,7,8 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టు కొవ్వూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ నెల 6వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 6గంటల వరకు సెక్టార్ అధికారులు, బూత్‌లెవెల్ అధికారులు, డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు,(ప్రభుత్వ, ప్రైవేటు) కొవ్వూరు నియోజకవర్గంలో పనిచేస్తున్న వారు కొవ్వూరు నందమూరు రోడ్‌లో శ్రీ సుందరసాయి కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటరులో తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చునన్నారు. అలాగే మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6గంటల వరకు రెండో ర్యాండమైజేషన్ తరువాత కొవ్వూరు నియోజకవర్గంలో విధుల్లో ఉన్న పీవోలు, ఏపీవోలు పోస్టల్‌బ్యాలెట్ వినియోగించుకోవచ్చునన్నారు. ఈ నెల 7న పిడింగొయ్యి ఫ్యూచర్‌కిడ్స్ న్యూ క్యాంపస్‌లోని ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొనే(జిల్లా స్థాయిలో ఉన్న అత్యవసర శాఖల సిబ్బంది అందరికి) ఇతర అత్యవసర శాఖల సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చునన్నారు. జిల్లాస్థాయిలో ఉన్న అందరూ పోలీసు సిబ్బంది, మైక్రో అబ్జర్వర్స్‌కు ఈ నెల 7వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 6గంటల వరకు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. రెండో ర్యాండమైజేషన్ తరువాత కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో ఉన్న వోపీవోలు అందరూ 8వ తేదీ ఉదయం 9నుంచి సాయంత్రం 6గంటల వరకు కొవ్వూరు శ్రీ సుందరసాయి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటరులో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చునన్నారు. అర్హులైన వారు ఫారం 12 సమర్పించి సంబంధిత రిటర్నింగ్ అధికారితో బ్యాలెట్ జారీ చేయబడిన వారంతా పోటీచేసే అభ్యర్థులు లేక వారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహించే ఫెసిలిటేషన్ సెంటరులో ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి చెప్పారు.

మీనానగరంలో శ్రీముత్యాలమ్మ జాతర

చాగల్లు, మే 4: మండలంలోని మీనానగరం గ్రామదేవత శ్రీముత్యాలమ్మ జాతర వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. గ్రామంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ, విశేష పూజలు చేశారు. శనివారం అమ్మవారికి బలిచేట ఊరేగింపు గరగ నృత్యాలు, బ్యాండు మేళాలతో నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించుకోవడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సాయికృష్ణ

గోపాలపురం, మే 4: గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతిఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరమని కొవ్వూరు రెండో అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.సాయికృష్ణ అన్నారు. మండలంలోని కరగపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ కరగపాడు ఎటువంటి వివాదాలు, కోర్టు కేసులు లేని గ్రామంగా నిలిచిందన్నారు. అందువల్లే ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు చట్టాల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. చిన్న చిన్న సమస్యలు ఎదురైనప్పుడు పోలీస్ స్టేషన్లకు వెళ్ళకుండా గ్రామంలోనే పెద్దల సమక్షంలో మాట్లాడుకోవడం ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించి వాటికి లోబడి నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు తారాకుమారి, చంద్రశేఖర్, ఎస్ఐ కె.సతీష్‌కుమార్, సర్పంచ్ నాగలక్ష్మి, పీఎల్‌వీ జానపాటి రత్నకిషోర్ పాల్గొన్నారు.

ఆసుపత్రికి ఇన్సులిన్ సిరంజిలు అందజేత

నల్లజర్ల, మే 4: నల్లజర్లకు చెందిన ఆర్యవైశ్య నేత సునీల్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్సులిన్ సిరంజిలు అందించారు. ప్రజలకు వైద్య సేవలందించేందుకు సిరంజీల కొరత ఉందని వైద్యులు చెప్పడంతో శనివారం ఆయన సిరంజీలను వైద్యుడు తెల్లం గంగాధర్‌కు అందించారు. ఆయన వెంట వాసవీ క్లబ్ రాష్ట్ర కోశాధికారి చీమకుర్తి కృష్ణకిషోర్, జీవీవీ ప్రసాద్ ఉన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

- టీడీపీ-జనసేన-బీజేపీ నిడదవోలు అభ్యర్థి దుర్గేష్



పెరవలి: తీపర్రులో దుర్గేష్‌కు కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేషారావు

పెరవలి, మే 4: జన స్పందన చూస్తుంటే విజయం సాధించినట్లుగా ఉందని, రాబోయే నాలుగైదు రోజులు కార్యకర్తలు బాగా పని చేసి పోలింగ్ రోజున అందరూ ఓటు వేసేలా కృషి చేయాలని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు కోరారు. శనివారం వారు తీపర్రులో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత వారికి స్థానిక వినాయకుని గుడి, కాపుల రామాలయం వద్ద భారీ గజమాలలతో స్వాగతం పలికారు.టీడీపీ కార్యాలయం వద్ద 30 కిలోల కేక్‌ను దుర్గేష్, శేషారావు కట్ చేశారు. పలు చోట్ల మహిళలు హారతులిచ్చారు. దుర్గేష్‌కు గాజు గ్లాస్ గుర్తుపైన, ఎంపీ అభ్యర్థికి కమలం గుర్తుపై ఓట్లు వేయాలన్నారు. కార్యక్రమంలో బోగవల్లి ప్రసాద్, అతికాల శ్రీను, పిప్పర రవి, భూపతిరాజు రవివర్మ, అబ్బిశెట్టి సత్తిరాజు, కోడి సూర్యనారాయన, ప్రత్తిపాటి వీరభద్రకుమార్, సింహాద్రి సత్యనారాయణ, కరుటూరి సుబ్బారావు, బోగవల్లి బాబు పాల్గొన్నారు.

నిడదవోలు: నిడదవోలు వైఎస్సార్ కాలనీలో కందుల దుర్గేష్ కుమారుడు డాక్టర్ కందుల కృష్ణతేజ కూటమి మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రచారం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్‌తోపాటు తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిడదవోలులో ఓట్లు అభ్యర్థిస్తున్న కందుల కృష్ణతేజ

టెన్త్ ఫెయిలయ్యావని తిడుతున్నారని.. బాలిక ఆత్మహత్య



కుమార్తె మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి

నల్లజర్ల, మే 4: పదో తరగతి ఫెయిల్ కావడంతో తల్లిదండ్రులు ప్రతి రోజు చీవాట్లు పెట్టడాన్ని జీర్ణించుకోలేని పసి హృదయం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లజర్ల మండలం పుల్లలపాడులో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పుల్లలపాడుకుచెందిన దాసరి దుర్గారావు, నిర్మల దంపతుల కుమార్తె వనలక్ష్మి(15) శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వనలక్ష్మి ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఫెయిలయ్యింది. ఇతరుల పిల్లలను పోల్చి తరచూ తల్లిదండ్రులు చీవాట్లు పెడుతున్నారు. ఇదే క్రమంలో శనివారం ఉదయం వనలక్ష్మిని తల్లి మరోమారు మందలించింది. దీంతో మనస్తాపం చెంది తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లిన తరువాత మధ్యాహ్నం ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి పోసుకుని మృతి చెందింది. ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు ఫ్యాన్‌కు వేలాడుతున్న కుమార్తెను చూసి బోరున విలపించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి యువకుడి మృతి

కొవ్వూరు, మే 4: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందినట్టు కొవ్వూరు రూరల్ హెడ్‌కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన జొన్నకూటి తేజ వెంకట సత్య వరప్రసాద్(26) తన స్నేహితుడు జొన్నకూటి వినోద్‌తో కలిసి చెరువు దగ్గరికి విహారానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తూ జారి పడి మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జాలర్ల సహాయంతో చెరువు నుంచి బయటకు తీయించి, పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి జొన్నకూటి వెంకటరత్నం ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్టు హెచ్‌సీ తెలిపారు.

'ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగినందుకు వైసీపీకి ఓట్లు వేయాలా?'

ధవళేశ్వరం, మే4: ఈ ఐదేళ్లలో ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగినందుకా.. ముస్లింల అభివృద్ధి పడకేసినందుకా దేనికి వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలంటూ టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రెహమాన్‌ఖాన్ ప్రశ్నించారు. ముస్లింలు అంతా వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలంటూ అసదుద్దీన్ ఓవైసీ చెప్పడాన్ని ఆయన ఓ ప్రకటనలో ఖండించారు. టీడీపీ ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ముస్లింలలో 50 సంవత్సరాలు నిండిన వారికి రూ.4 వేలు పెన్షన్ అందించడం, విజయవాడలో హజ్‌హౌస్ నిర్మించడం, దుల్హాన్ పథకంలో రూ.1 లక్ష అందించడం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు వడ్డీలేని రుణం అందించడం ఇమామ్, మోజాన్‌లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం, ముస్లిం మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్‌లు కల్పించడం వంటివి ఎన్నో పథకాలను మేనిఫెస్టోలో పెట్టి ముస్లిం సమాజ అభివృద్ధికి టీడీపీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. అసదుద్దీన్ ఓవైసీ ముస్లిం సమాజాన్ని ఉపయోగించి బతుకుతున్న వ్యక్తి అని విమర్శించారు. ముస్లిలంతా వైసీపీకి ఓట్లు వేయండని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాబోయే ఎన్నికల్లో ముస్లింలు అంతా కూటమికి ఓట్లు వేయడానికి కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు.

చంద్రబాబుతోనే మహిళ సాధికారత సాధ్యం

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి



నల్లజర్ల, మే 4: రాష్ట్రంలో మహిళ సాధికారత టీడీపీ అధినేత చంద్రబాబు వల్లే సాధ్యమని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అన్నారు. శనివారం స్టార్ గ్రాండ్ కళ్యాణ మండపంలో మండల స్థాయి మహిళలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ చీకటి చట్టం వల్ల రాష్ట్రంలో మన భూములను తాకట్టు పెట్టే ప్రమాదముందన్నారు. భూ హక్కు చట్టం పేరుతో జీవో తీసుకుని వచ్చి కబ్జాకోరులకు, అక్రమార్కులకు అప్పగించేందుకు సిద్ధపడుతున్నాడన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. 18 ఏళ్ల వయసు దాటిన మహిళలకు నెలకు రూ.1500, అమ్మకు వందనం పేరుతో ఏడాదికి రూ.15 వేలు, ఇద్దరు ఆడ పిల్లలుంటే రూ.3 వేలు, ఏడాదికి 3 ఉచిత సిలెండర్లు అందించనున్నట్టు మద్దిపాటి, ముళ్లపూడి చెప్పారు.

కాంగ్రెస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు



ఓట్లు అభ్యర్థిస్తున్న గిడుగు రుద్రరాజు, బోడా వెంకట్

రాజమహేంద్రవరం సిటీ, మే 4: రాష్ట్రంలో రైతులు, బలహీన, వెనుకబడిన వర్గాలు, మైనార్టీల జీవితాల్లో వెలుగు నింపాలంటే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేసి గెలిపించాలని రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. రాజమహేంద్రవరంలో పలు ప్రాంతాల్లో శనివారం ఆయన సిటీ అభ్యర్థి బోడా వెంకట్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పేద, మధ్యతరగతి ప్రజలకు, రైతులకు, కార్మికులకు, కూలీలకు చేసే సంక్షేమాలకు సంబంధించిన 9 గ్యారెంటీల మేనిఫెస్టో కరపత్రాలను అందించి వివరించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపిస్తే రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నిడిపిస్తుందన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్రలో దేశంలో ప్రజలు పడుతున్న కష్టాలను స్వయంగా చూశారని పదేళ్లుగా ప్రజలు పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని దేశ సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య రక్షణ దిశగా అనేక కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంతా గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే జరిగిందన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, సిటీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోడా వెంకట్‌కు హస్తం గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని కోరారు.

కూటమితో భవిష్యత్ తరాలకు మేలు

- టీడీపీ-జనసేన-బీజేపీ కొవ్వూరు అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు



బల్లిపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ముప్పిడి వెంకటేశ్వరరావు

తాళ్లపూడి, మే 4: భవిష్యత్ తరాలకు మేలు జరగాలంటే ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించాలని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని బల్లిపాడులో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక రామాలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ సైకో జగన్ ఇంటికి సాగనంపాలని అందుకే చంద్రబాబు జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేస్తున్నారన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కూటమి విజయానికి కృషిచేయా లన్నారు. తనకు సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలి పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో బాబూ జగజీవన్‌రామ్ సెంటర్ వద్ద వైసీపీకి చెందిన ఇందుగుమిల్లి ప్రభాకర్, కొత్రా నగేష్, తిగిరిపల్లి సత్తియ్య, ఇందుగుమెల్లి శివరామ కృష్ణ, చాపల నగేష్, వెంకట్రాజు, దావీదు, నాజర్, ఇందు గుమెల్లి ప్రసాదు, సతీష్ వారి కుటుంబాలతో టీడీపీలో చేరారు. వారికి ముప్పిడి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఒక్క ఛాన్సు అని కోరిన జగనన్నను నమ్మి పార్టీలోకి వెళ్లామని, కానీ అక్కడ ఇమడలేకపోయామని, తిరిగి సొంత పార్టీలోకి వచ్చేశామని చెప్పారు. కార్యక్రమంలో కాకర్ల శ్రీనివాస్, మద్దుకూరి శంకరం, ఉప్పులూరి రమేష్, వల్లభని శేషగిరిరావు, వల్లిపల్లి సతీష్, ఆత్కూరి రాంబాబు, దుగ్గిరాల జగదీష్, ఎల్లిన మణికంఠ, కొడమంచిలి పాపారత్నం, నామన పరమేశ్వరరావు, కైగాల శ్రీనివాస్, కలిశెట్టి సన్యాసినాయుడు, అయితం మణికంఠ, మద్దిపాటి రాజు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ముప్పిడి